డెబ్బయ్యేళ్ళ భారత రాజ్యాంగం - విశ్లేషణాత్మక పరిచయం

శాయికుమార్ అనిసెట్టి

విజ్ఞాన ప్రచురణలు

Constitution of India-an overview –

By Sayekumar Anisetty.

Printed at

విషయ సూచిక

ఉపోద్ఘాతం

ప్రతీ సమాజంలోనూ కుటుంబం ఒక కీలకమైన సూక్ష్మ వ్యవస్థ. ప్రతీ కుటుంబంలోనూ వివిధ వ్యక్తులు వివిధ రకాల పనులు నిర్వర్తిస్తూ కుటుంబ నిర్వహణకు, సంఘానికీ పాటుబడుతుంటారు. ఇవన్నీ యధాలాపంగా జరిగిపోతుంటాయి. అక్కడినుంచీ పైకి వెళ్ళేకొందికీ వివిధ వ్యవస్థలు ఎంతో క్లిష్టతరంగా ఉంటాయి. వివిధ మత వ్యవస్థలు, సామాజిక వ్యవస్థలు, ప్రభుత్వ పాలనా వ్యవస్థలు, న్యాయ వ్యవస్థ, శాసన వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థల వంటివి కుటుంబ వ్యవస్థకు భిన్నమైన, సంక్లిష్ట వ్యవస్థలు. వీటిలో మత, సామాజిక వ్యవస్థల వంటి వాటికి నిర్దిష్టమైన నియమ నిబంధనలు ఉండవు. ఆయా మత గ్రంధాలు, ఎంతోకాలం నుంచీ అమలవుతున్న ఆచార వ్యవహారాల పాటింపుపై వాటి పని విధానం ఆధారపడి ఉంటుంది. వీటిలో ఉండే తేడాలవల్ల ఇవి పరస్పరం ఘర్షించుకోవడం, భిన్న ఉప సమూహాలుగా మారడమూ జరుగుతుంది. కానీ రాజ్యాంగ వ్యవస్థ అట్లా ఏ నియమ నిబంధనలూ లేకుండా ఉండేట్లయితే పాలకుల స్వార్ధ ప్రయోజనాల కోసం వారు తమ ఇష్ట ప్రకారం చేసే పాలన

వ్యాపితంగా రాజ్యాన్ని ఏలే రాజు ఇష్టప్రకారం పాలన నడిచేది. కొన్ని చోట్ల రాజు దైవాంశ సంభూతునిగా, అతని మాటకు తిరుగులేదని నిర్దేశించారు. అయితే కాలక్రమేణా, అనేక చోట్ల మతానికీ, రాజుకూ ప్రాభల్య పోరాటాలు నడిచేయి. ఈ క్రమంలో రాజుల నిరంకుశత్వానికి అనేకులు ఎదురు తిరిగేరు. ఈ నేపథ్యంలోంచీ కొందరు మేధావులు 'రాజుకు నిరంకుశ అధికారాలు లేవని, ప్రజలతో కుదుర్చుకున్న ఒప్పందం ఫలితంగా రాజుకు అధికారాలు అప్పగించినందున రాజు పాలనకు ప్రజల సమ్మతి పునాదిగా ఉండాలని' వాదించారు. థామస్ హాబ్సు ,జాన్లాక్, రూసో, అనేవారు తమ గ్రంధాలద్వారా సామాజిక ఒప్పందాన్ని ప్రచారం చేశారు. దీనివల్ల చెలరేగిన చైతన్యవంతమైన ప్రజా ఉద్యమాలవల్ల రాజు అధికారాలు పరిమితమై, కొన్నిఅధికారక నిబంధనలు ఏర్పడటంతో రాజ్యాంగ వ్యవస్థలకు బీజాలు పడి ప్రజాస్వామిక విలువల ప్రాధాన్యత పెరుగుతూ ఆధునిక రాజ్యాంగాల ఏర్పాటుకు దారి ఏర్పడింది.

ప్రస్తుత కాలంలో 'రాజ్యాంగం' అంటే, "సార్వభౌమాధికారం ప్రజలకు చెందే విధంగా, మౌలికమైన ప్రభుత్వ స్వరూప స్వభావాలను, పనిచేయాల్సిన పద్ధతులను, అధికారాలు, విధుల విభజననూ, పౌరుల హక్కులు, బాధ్యతలనూ, ఉల్లంఘనలు జరిగినపుడు తీసుకోవాల్సిన పరిహార చర్యలూ, మొదలైన అంశాలను గురించి నిర్దేశించే అత్యున్నతమైన అధికారమున్న మౌలిక చట్టం" అని క్లుప్తంగా నిర్వచించుకోవచ్చు. అయితే ప్రపంచంలోని రాజ్యాంగాలన్నీఒకే విధంగా లేవు. ఉదాహరణకు చెప్పుకోవాలంటే, మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికీ, రాజ్యాంగానికి మూలమైన బ్రిటన్ దేశానికి అసలు లిఖిత రాజ్యాంగమే లేదు. ఆ దేశంలో క్రీ.శ.1215లో జాన్ చక్రవర్తి కాలంలో వచ్చిన 'మాగ్నాకార్టా' తో మొదలై, వారి ఆచారాలు, సంప్రదాయాలు, పార్లమెంటు చట్టాలు, న్యాయస్థానాల తీర్పులు, మొదలయినవే అక్కడి రాజ్యాంగం. అక్కడ శాసనాలు చేసే పార్లమెంటుదే సర్వోన్నత అధికారం. అక్కడ సాధారణ చట్టాలే రాజ్యాంగ చట్టాలు. ఇక బ్రిటీషు రాజ్యాంగానికంటే అమెరికా రాజ్యాంగం భిన్నమైనది. ఆధునిక కాలంలో మొదటి లిఖిత రాజ్యాంగంగా ఇది గుర్తింపు పొందింది. క్రీ.శ.1787లో ఫిలడెల్ఫియా సమావేశంలో 13 వలస రాష్ట్రాల ఒప్పందం ఫలితంగా అమెరికా ఒక సమాఖ్య రాజ్యాంగాన్ని ఏర్పరచుకుంది. భారత దేశ రాజ్యాంగం కూడా భారత దేశాన్ని ఒక సమాఖ్య రాజ్యంగా ఏర్పాటు చేసుకున్నట్లుగా రాసుకుంది. అయితే అమెరికన్ రాజ్యాంగానికీ భారత రాజ్యాంగానికీ చాలా స్పష్టమైన తేడాలున్నాయి.

అమెరికన్ రాజ్యాంగం ప్రకారం అక్కడ ద్వంద పౌరసత్వం ఉంది. అంటే, రాష్ట్ర పౌరునిగా ఒక గుర్తింపు, దేశ పౌరునిగా మరో గుర్తింపూ ఉంటుంది. శాసన, పాలన, న్యాయ వ్యవస్థలమధ్య స్పష్టమైన అధికారాల విభజన ఉంది. అతిముఖ్యమైన ఈ అంశంలో భారత రాజ్యాంగంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ వివరాలు ముందు తెలుసుకుందాం.

భారత రాజ్యాంగపు మూలాలు

భారత రాజ్యాంగం అనేది ఒకేసారి ఒక్కరే కూర్చుని రాసింది కాదు. ఆ కాలంలో నేడు భారతదేశంగా ఉన్న భారత ఉపఖండంపై అధికారం నెరపిన బ్రిటీషు ప్రభుత్వమ్మే తొలుత ఇక్కడి ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు, అనంతరం ఇక్కడి శిష్టజనుల ఆకాంక్షలు, ఉద్యమాలు, పోరాటాలకూ తలొగ్గిన ఫలితంగా, బ్రిటీషు పార్లమెంటు ఇచ్చిన అనేక సంస్కరణలు, చట్టాలు, కూడా ఇందులో భాగం అయ్యాయి. ఇవి 1773 నుంచీ మొదలైనాయి. వీటిలో భారత ప్రభుత్వ చట్టం 1919,1935లు ఎంతో ముఖ్యమైనవి. ముఖ్యంగా 325 అధికరణలతో, నేటి రాజ్యాంగంలో ఉన్న అనేక ముఖ్యమైన అంశాలతో కూడిన 1935 భారత ప్రభుత్వ చట్టంలో నేటి రాజ్యాంగానికి సంబంధించిన కీలకమైన అంశాలు ఉన్నాయి. సమాఖ్య వ్యవస్థ, కేంద్ర - రాష్ట్రాల మధ్యన అధికార విభజన, ఫెడరల్ న్యాయస్థానం వంటి వన్నీ ఈ 1935 చట్టంలోంచే తీసుకున్నారు.

భారత రాజ్యంగ తయారీ ప్రక్రియ

బ్రిటీషు పార్లమెంటరీ బృందం నిర్ణయం మేరకు భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఎన్నికల ద్వారా ఒక 'రాజ్యాంగ పరిషత్తు' ఏర్పాటు చేశారు. ఆ రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలను ఇపుడున్న విధంగా సార్వజనీన ఓటు హక్కు పద్ధతి ద్వారా జరపలేదు. ఇందులో స్వదేశీ సంస్థానాలకు ప్రతినిధులుగా సంస్థానాధీశులు 70మందిని తమ ప్రతినిధులుగా నియమించుకున్నారు. ప్రత్యక్షంగా బ్రిటీషు ఇండియా పాలనలో ఉన్న రాష్ట్రాలనుంచీ 290 స్థానాలకు ఎన్నికలు జరగగా వాటిలో కాంగ్రెస్ 202, ముస్లింలీగ్ 73, ఇతరులు 17 స్థానాలూ గెలుచుకున్నారు. మహమ్మదలి జిన్నా నాయకత్వంలోని ముస్లిం లీగ్ వారు తాము ప్రత్యేక దేశాన్ని కోరుతూ ఎన్నికలను బహిష్కరించారు.

రాజ్యాంగ పరిషత్ 1946 డిసెంబర్ 9వ తేదీన తొలిసారి సమావేశమైంది. రాజ్యంగ పరిషత్తు అధ్యక్షునిగా డా. రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకున్నారు. నెహ్రూ 'రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాల తీర్మానం' ప్రవేశ పెట్టాడు. రాజ్యాంగ పరిషత్తు పది విధాన నిర్ణయ కమిటీలను ఏర్పాటు చేసుకుంది. వీటిలో అతి ముఖ్యమైన రాజ్యాంగ రచనా కమిటీని డా. బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన మరో ఆరుగురు సభ్యులతో నియమించారు. రాజ్యాంగానికి ముఖ్య ముసాయిదాకారుడైన ఎన్.ఎన్. ముఖర్జీ సలహా, సహకారాలతో, ముసాయిదా కమిటీకి రాజ్యాంగ సలహాదారుడైన డా. బెనగల్ నర్సింగరావులు 397 నిబంధనలతో, 8 అనుబంధాలతో రాజ్యాంగాన్ని తయారు చేశారు. దీనిని చర్చించి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలనే ఉద్దేశంతో, ఈ ముసాయిదా రాజ్యాంగ ప్రతులను రాష్ట్ర శాసన సభలకు, పత్రికలకూ పంపి ఎనిమిది నెలలకాలం ప్రతిస్పందనలకై వేచి చూశారు. అనంతరం ఒక్కో వాక్యం, ఒక్కోఅంశమూ ప్రాతిపదికన రాజ్యాంగ పరిషత్తులో రాజ్యాంగ ప్రకరణాలపై చర్చించారు. ఈ చర్చ దాదాపు సంవత్సర కాలం సాగింది. ముఖ్యంగా ఈ దశలో ముసాయిదా కమిటీ అధ్యక్షుడైన డా. అంబేద్కర్ మేధస్సు, ప్రజ్ఞాపాటవాలూ, ప్రతిభ, పాండిత్యం, వాదనా పటిమా

లోకానికి వెల్లడయాయి. ఈ చర్చల్లో ఆయన పరిషత్తు సభ్యుల సందేహాలకు, విమర్శలకు, ఎవరూ ఎదురుచెప్పడానికి సాధ్యం కానంత చక్కటి సమాధానాలిచ్చి రాజ్యాంగం ఆమోదించే ప్రక్రియకు దోహదం చేశాడు. 'భారత దేశంలో రాజ్యాంగ బద్ధ ప్రభుత్వం' అనే గ్రంథంలో, ప్రసిద్ధ రాజ్యాంగ తత్వవేత్త 'పైలీ' బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ''భారత దేశ రాజ్యాంగ పిత'' అని కీర్తించాడు.

1946 డిసెంబరు 9వ తేదీ నుంచీ,1949 నవంబర్ 26 వరకూ (రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు) సమయం తీసుకున్న రాజ్యాంగ సభ 1949 నవంబరు 26నాడు దానిని ఆమోదించింది. కానీ, 1930 సంవత్సరంలో, లాహోర్‌లో నెహ్రూ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ సమావేశంలో, పూర్ణ స్వరాజ్ తీర్మానాన్ని జనవరి 26న ఆమోదించిన సందర్భానికి విలువనిచ్చి, రాజ్యాంగాన్ని జనవరి 26వ తేదీ నుంచీ అమలు చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఆనాడు అమల్లోకి వచ్చిన రాజ్యాంగం తన గుర్తు అయిన ఏనుగు లాగా 395 ప్రకరణలతో, ఎనిమిది షెడ్యూళ్ళతో, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా అమలులోకి వచ్చింది. రాజ్యాంగానికి కాలానుగుణంగా జరిగిన అనేక సవరణల ఫలితంగా ప్రస్తుతం మన రాజ్యాంగంలో 441 ప్రకరణాలు, 12 షెడ్యుళ్ళు ఉన్నాయి. ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలనుంచీ వివిధ అంశాలు స్వీకరించారు. ప్రధానాంశమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతి, స్పీకర్ పదవి, ఒకే పౌరసత్వం వంటి అంశాలను బ్రిటన్ నుంచ్మీ ప్రాథమిక హక్కులు, సుప్రీంకోర్టుకు గల న్యాయ సమీక్షాధికారం, అనే వాటిని అమెరికన్ రాజ్యాంగం నుంచీ, ఆదేశిక సూత్రాలు, రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి, రాజ్య సభ సభ్యుల ఎంపిక పద్ధతులను ఐర్లండు రాజ్యాంగం నుంచ్మీ ప్రాథమిక విధులను రష్యా నుంచీ, కేంద్ర - రాష్ట్ర సంబంధాలకు సంబంధించి కెనడా నుంచీ, నమునాలుగా స్వీకరించారు. దేశంలోని అన్ని వ్యవస్థలకంటే రాజ్యాంగం సర్వోన్నతమైనది. దేశంలో అత్యున్నతమైన పార్లమెంటుతో సహా అన్ని వ్యవస్థలూ, అందరు పౌరులు, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి. రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ఉన్నది ఏదీ చెల్లదు.

రాజ్యాంగ ప్రవేశిక

భారత రాజ్యాంగానికి ప్రవేశిక ''ఆత్మ'' వంటిదని రాజనీతి శాస్త్రజ్ఞులు వ్యాఖ్యానించారు. అంటే ఇది రాజ్యాంగ స్వరూప స్వభావాలను, మౌలిక స్వరూపాన్నీ ప్రతిబింబిస్తుంది. ప్రవేశిక కింది విధంగా ఉంది:

''భారత ప్రజలమైన మేము, భారత దేశాన్ని సర్వసత్తాక సార్వభౌమాధికారమున్న, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పరుచుకోవడానికి, దేశ పౌరులందరికీ, సామాజిక, రాజకీయ, ఆర్థిక 'న్యాయాన్నీ' , ఆలోచన, భావప్రకటన, విశ్వాసాలు కలిగి ఉండటంలోను, ఆరాధించడంలోనూ స్వేచ్ఛను, హోదా, అవకాశాలలో సమానత్వానికి, వ్యక్తిగత గౌరవం, ప్రజలందరి మధ్యనా ఐక్యత, సౌభ్రాతృత్వం, దేశ సమగ్రతల సాధనకై ఏకగ్రీవంగా తీర్మానించుకొని ఈ నవంబరు ఇరవై ఆరవ రోజున, ఇందుమూలంగా ఆమోదించుకుని అన్వయించుకుని, ఈ రాజ్యాంగాన్ని మాకు మేం సమర్పించుకుంటున్నాం.''

ఈ ప్రవేశికలో ''సామ్యవాద, లౌకిక, - దేశ సమగ్రత '' అనే పదాలను1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచారు.

కేశవానంద భారతి కేసు (1973)లో ఈ ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

భారత రాజ్యాంగం నిర్దేశించిన వ్యవస్థ స్వరూప స్వభావాలు

1. సమాఖ్య వ్యవస్థ

రాజ్యాంగంలో భారత దేశాన్ని 'రాష్ట్రాల కలయిక ' (ఇండియా దటీజ్ భారత్ షల్ బి ది యునియన్ ఆఫ్ స్టేట్సు)గా అభివర్ణించారు. ఇది సమాఖ్యనా, ఏకకేంద్రమా అనే అంశంపై భారత సమాఖ్య స్వరూపాన్ని గురించి అనేక వాదనలు జరిగాయి. మొత్తమ్మీద దీన్ని కేంద్రీకృత లక్షణాలున్న సమాఖ్యగా చెప్పుకోవచ్చు. ఒకే రాజ్యాంగం, ఏక పౌరసత్వం %జ%అమెరికాతో సహా కొన్ని దేశాల్లో రెండు పౌరసత్వాలు (రాష్ట్ర పౌరసత్వం, కేంద్ర పౌరసత్వం) ఉన్నాయి%్ట%,గవర్నర్ల వ్యవస్థ, ఒకే ఎన్నికల సంఘం, అఖిల భారత సర్వీసు ఉద్యోగులు, ఇటీవల ప్రవేశ పెట్టిన ఒకే పన్ను (జీ.ఎస్.టి) విధానం వంటి అంశాలు ఏక కేంద్ర లక్షణాలను సూచిస్తుండగ్మా లిఖిత రాజ్యాంగం, రాజ్యాంగానికి సర్వోన్నత స్థాయి, కేంద్ర-రాష్ట్రాలమధ్యన అధికార విభజన, రెండు శాసన సభల విధానం, కేంద్రంలో రాజ్య సభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే అంశం, వంటివి సమాఖ్య లక్షణాలను సూచిస్తున్నాయి. భారత సమాఖ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగం పేర్కొన్న అధికార పరిధులకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. మన దేశంలో అమెరికాలో లాగా సంపూర్ణ సమాఖ్యగానీ, బ్రిటన్‌లో మాదిరి ఏక కేంద్రం కానీ లేవు. కొందరు రాజనీతిజ్ఞుల అభిప్రాయంలో మన దేశంలో పాలనా పరమైన సౌలభ్యం కోసమే సమాఖ్యను ఏర్పాటు చేశారు. అందువల్ల కొందరు రాజనీతిజ్ఞులు దీన్ని అర్ధ సమాఖ్యగా పేర్కొనగా మరికొందరు, కేంద్ర రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేయాలి కాబట్టి దీన్ని 'సహకార సమాఖ్య'గా అభివర్ణించారు.

2.ప్రాధమిక హక్కులు

రాజ్యాంగం పౌరులందరికీ సమానంగా వర్తించే ప్రాధమిక హక్కులను కల్పించింది. రాజ్యాంగంలోని మూడవ ఆధ్యాయంలో 12 నుంచీ 35వ ప్రకరణం దాకా ఉన్న 24ప్రకరణాలలో వీటిని పొందుపరిచారు. ఇవి: 1. సమానత్వపు హక్కు

2.స్వాతంత్రపు హక్కు 3.ప్రాథమిక విద్యా హక్కు 4.దోపిడీకి గురవడాన్ని నిరోధించే హక్కు 5.ఆరాధన విషయంలో స్వాతంత్రపు హక్కు 6.విద్యా సాంస్కృతిక హక్కులు 7.రాజ్యాంగ పరిహారపు హక్కు. (గతంలో ఆస్తి హక్కు ప్రాథమిక హక్కుగా ఉండేది కానీ 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. ప్రస్తుతం ఆస్తి హక్కు చట్టబద్ధమైన హక్కుగా మాత్రమే ఉంది.) ఈ హక్కుల అమలులో ఏ ఇబ్బంది ఎదురయినా న్యాయ స్థానాలను ఆశ్రయించి అమలు చేయించుకోవచ్చు. అయితే ఈ హక్కులకు కొన్నిసహేతుకమైన పరిమితులు ఉన్నాయి. పిల్లలు, స్త్రీలు, బడుగు బలహీన వర్గాలకు కొన్ని ప్రత్యేకమైన రాయితీలు వంటివి ఇందులో ఉన్నాయి. యుద్ధం, అంతర్గత బద్రత, ప్రజా ప్రయోజనాలు వంటి వాటి పేరిట ప్రాథమిక హక్కులపై పరిమితి విధించే అధికారాన్ని పార్లమెంటుకు ఇచ్చారు.

ప్రాథమిక హక్కుల భాగంలోనే కాక రాజ్యాంగంలో అనేక చోట్ల 'రాజ్యం' అనే పదాన్ని వాడారు. ఈ భాగంలోని తొలి ప్రకరణమైన 12వ ప్రకరణంలో 'రాజ్యం' అనే పదాన్ని నిర్వచించారు. దీని ప్రకారం 1.పార్లమెంటు, 2.కేంద్ర పాలనా యంత్రాంగం 3.రాష్ట్ర శాసన సభలు 4.రాష్ట్ర పాలనా యంత్రాంగం, 5.స్థానిక సంస్థలు లేదా ఇతర అధికార వ్యవస్థలు రాజ్యంలో భాగం. కాలానుగతంగా న్యాయస్థానాల తీర్పుల ద్వారా రాజ్యం అనే పదానికి ఉన్న పరిధి విస్తృతమయింది. ప్రస్తుతం, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ బ్యాంకులు, విశ్వవిద్యాలయాల వంటివన్నీ రాజ్యం పరిధిలోకి వస్తాయి. ఇక క్లుప్తంగా ఈ హక్కుల వివరాల్ని తెలుసుకుందాం.

1.సమానత్వపు హక్కు: ప్రజాస్వామ్యానికి పునాది సమానత్వం. చట్టం ముందు అందరూ సమానమే. ఐతే ఈ సూత్రానికి కొన్ని మినహాయింపులు ఇచ్చారు. రాష్ట్రపతి, గవర్నర్లు, కేంద్ర రాష్ట్ర శాసన సభ్యులు, కొంతవరకూ ప్రభుత్వ ఉద్యోగులకు కొన్ని రక్షణలున్నాయి. 15వ ప్రకరణ ప్రకారం రాజ్యం 'కులం, మతం, జాతి, స్త్రీపురుష బేధం, పుట్టిన స్థలం' కారణంగా పౌరుల మధ్య ఏ విచక్షణా చూపకూడదు. ఈ కారణాలతో ప్రజలు ఉపయోగించే హోటళ్ళు, దుకాణాలు, పార్కులు, బావులు, చెరువులు, స్నాన ఘట్టాలు, రోడ్లు వంటి వాటిని ఉపయోగించడంలో వివక్ష చూపడం నేరం. ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఇది వర్తిస్తుంది. అయితే సమాజంలో ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనకబడిన వారికోసం విద్యా ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్‌లను కల్పించడానికి 16వ ప్రకరణం వీలు కల్పించింది. ఎస్.స్సి ఎస్.టీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్ కల్పించారు. 85వ రాజ్యాంగ సవరణ ప్రకారం

వీరికి రిజర్వేషన్ ద్వారా పొందిన పదోన్నతికి సీనియారిటీని వర్తింపజేశారు. సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన, లేదా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రయివేటు విద్యా సంస్థలతో సహా, అన్ని విద్యాసంస్థలలోనూ చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించడానికి 2006 సంవత్సరంలో 93వ రాజ్యాంగ సవరణ చేశారు.

ఈ భాగంలోని 17వ ప్రకరణ అస్పృశ్యత (అంటరానితనం)ను నిషేధించింది. కానీ దీన్ని ఎక్కడా నిర్వచించలేదు. ఐతే, ఈ ప్రకరణం కింద ఎస్సీ,ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం, 1989ని రూపొందించారు. ఈ చట్టానికి సవరణలతో, మరింత మెరుగైన రీతిలో 2016 ఏప్రియల్ 24వ తేదీ నుంచీ అమలయ్యేలా మరో చట్టాన్ని తెచ్చారు.

రాజ్యంగ ప్రవేశికలో ఉటంకించిన 'స్వేచ్ఛ' హక్కుల్ని గురించి 19 నుంచీ 26 వరకూ గల ప్రకరణాల్లో పొందుపరిచారు. 19వ ప్రకరణం ప్రకారం 1.వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వాతంత్ర్యం, అభిప్రాయాన్ని వ్యక్తీకరించేందుకు స్వాతంత్ర్యం, 2.ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశం అయేందుకు స్వాతంత్ర్యం, 3.సంస్థలు/ సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు స్వాతంత్ర్యం, 4.దేశవ్యాప్తంగా ఎక్కడికైనా పర్యటించేందుకు స్వాతంత్ర్యం, 5.దేశంలో ఎక్కడయినా స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు స్వాతంత్ర్యం, 6.ఇష్టం వచ్చిన వృత్తి, వ్యాపారం చేసుకునేందుకు స్వేచ్ఛ అనే ఆరు రకాల స్వేచ్ఛల్ని పొందుపరిచారు. వీటిలో వాక్ స్వాతంత్ర్యం, అభిప్రాయ ప్రకటన స్వాతంత్రాలు అనే స్వేచ్ఛలో 'పత్రికా స్వాతంత్ర్యం' కూడా భాగం. ఇందులో సమాచార స్వేచ్ఛ కూడా భాగమేనని సుప్రీం కోర్టు చాలా తీర్పుల్లో స్పష్టపరిచింది. సమాచార హక్కుకోసం ప్రజల ఆకాంక్ష వెల్లువెత్తిన నేపథ్యంలో, పార్లమెంటు సమాచార హక్కు చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొంది, 2005 అక్టోబరు 13వ తేదీ నించీ అమలులోకి వచ్చింది. అయితే దీనికి రాజ్యాంగపరమైన హోదా కల్పించడం అవసరం.

నేర వ్యవహారాలను గురించి 20వ ప్రకరణం నిర్దేశిస్తుంది. 1.నేరంగా పరిగణించదగిన ఒక చర్య జరిగినపుడు ఆ సమయంలో ఆ చర్య చట్టరీత్యా నేరంగా ఉంటేనే శిక్షించాలి. ఆ సమయానికి ఆ నేరానికి ఎంత శిక్ష విధించే అవకాశం ఉందో అంతకు మించి శిక్ష విధించకూడదు. 2.ఒకసారి చేసిన నేరారోపణపై ఏ వ్యక్తినీ ఒక్కసారికి మించి విచారణ చేయడం, శిక్షించడం చెల్లదు. 3.నేరారోపణకు గురి అయిన ఏ వ్యక్తినీ తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని బలవంత పెట్టకూడదు.

ప్రాణ రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛలను గురించి 21వ ప్రకరణం వివరిస్తుంది. విద్యా హక్కును జీవించే హక్కులో భాగంగా చేర్చారు. ఆరునుంచీ పదహారు

సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలి. దీని అమలు అధ్వాన్నంగా ఉండటంతో సామాజిక కార్యకర్తల ఒత్తిడి, ఆందోళనల వల్ల విద్యాహక్కు చట్టాన్ని 2009 సంవత్సరంలో ఆమోదించారు. కానీ ఇది ఎక్కడా పూర్తిస్థాయిలో అమలు జరుగుతున్న దాఖలాలు లేవు.

వ్యక్తులను అదుపులోకి తీసుకోవడాన్ని గురించి 22వ ప్రకరణ వివరిస్తుంది. 1.ఏ వ్యక్తినయినా తనను అరెస్టు చేయడానికి గల కారణాలను తెలియ పరచకుండా నిర్బంధంలోకి తీసుకోకూడదు. తనకు ఇష్టమైన న్యాయవాదిని నియమించుకోవడానికీ, తనను తాను రక్షించుకోవడానికీ ఉన్న హక్కును తిరస్కరించకూడదు. అరెస్టు అయిన వ్యక్తిని 24 గంటల (దగ్గరలోని మాజిస్ట్రేటు వద్దకు తీసుకు వెళ్లేందుకు పట్టే ప్రయాణ సమయం మినహాయించి) లోపల మేజిస్ట్రేట్ ముందు ఉంచాలి. అయితే, శత్రు దేశ పౌరులకు, నివారక నిర్భంధ చట్టం (పీడీ ఆక్టు) కింద అరెస్టు అయిన వ్యక్తులకూ, పై నిబంధనలు వర్తించవు. రాజకీయ ప్రయోజనాలకోసం ఈ పీడీ చట్టం దుర్వినియోగ మౌతోందనే ఆందోళనలూ, విమర్శలూ వెల్లువెత్తిన నేపథ్యంలో, ఈ చట్టం కింద అరెస్టు అయిన వ్యక్తిని మూడు నెలల కాలానికి మించి నిర్బంధంలో ఉంచాలంటే, హైకోర్టు న్యాయమూర్తిగా నియామకానికి అర్హత ఉన్న స్థాయి వ్యక్తులతో ఏర్పరచిన ఒక కమిటీ పరిశీలించి ఆమోదించాలనే కొత్త నిబంధన చేర్చారు.

దోపిడీకి గురి అవడాన్ని నిరోధించే హక్కును గురించి 23, 24 ప్రకరణలు వివరిస్తాయి. వీటి ప్రకారం మనుషులను కొనడం, అమ్మడం, వెట్టి చాకిరీ, బలవంతంగా ఊడిగం చేయించుకోవడాల్నినిషేధించారు. ఈ క్లాజునుంచీ 'నిర్భంధ సైనిక సేవ వంటి ప్రజా ప్రయోజనాలకోసం రాజ్యం నిర్బంధ సేవకై బలవంత పెట్టడాన్ని' మినహాయించారు. 24వ ప్రకరణం ప్రకారం 14 సంవత్సరాలలోపు వయసున్న బాలబాలికలను ఏ విధమైన పనులలోనూ పెట్టుకోకూడదు. ఈ చట్టానికి ఏ రకమైన మినహాయింపులూ లేవు. కానీ వాస్తవంలో ఇంటి పని మనుషుల నుంచీ, శివకాశీ లాంటి చోట్ల దీపావళి మందుగుండు తయారీ కార్మాగారాలలో పనులవరకూ బాల కార్మిక వ్యవస్థ ఊడలు దిగిఉంది. బాలల హక్కుల సంఘాల వంటివి, బాలల రక్షణ, పోషణ చట్టాల వంటి వెలుగులో అరకొర కృషి చేస్తున్నా, పూర్తిగా నిర్మూలించలేకున్నారు.

మత స్వాతంత్ర్యపు హక్కు గురించి 25 నుంచి 28 వరకు ఉన్న ప్రకరణాలలో వివరించారు. ఈ స్వేచ్ఛ గురించి 42వ రాజ్యాంగ సవరణ ద్వారా కొత్తగా ప్రవేశికలో చేర్చినా, రాజ్యాంగంలో తొలినుంచీ అనేక అంశాలలో ఈ హక్కు అంతర్భూతంగా

ఇమిడి ఉంది. సమానత్వపు హక్కు, ఆరాధనా హక్కు, స్వేచ్ఛా హక్కుల్లో ఇది ఇమిడి ఉంది. 25వ ప్రకరణం ప్రకారం, ప్రజాశాంతి, నైతికత, ఆరోగ్యం, ప్రాథమిక హక్కులకు భంగకరం కాని రీతిలో వ్యక్తులందరూ తమకు ఇష్టం వచ్చిన మతాన్ని అవలంబించి ప్రచారం చేసుకొనే హక్కు ఉంది. అట్లానే ఏ మతాన్నీ ఆచరించకుండా ఉండేందుకు, తన భావాలను ప్రచారం చేసుకునేందుకు కూడా హక్కు ఉంది. మత వ్యవహారాలకు సంబంధించిన పరిమితులు విధించేందుకు, లౌకిక వ్యవహారాలను నియంత్రించేందుకూ ప్రభుత్వానికి అధికారం ఉంది. 26వ ప్రకరణం ప్రకారం మతస్తులు 'దేవదాయ, ధర్మదాయ మత సంస్థలు 'నిర్వహించుకోవడానికి, స్థిర చరాస్తుల సంపాదన, నిర్వహణలకు వీలు కల్పించారు. 27వ ప్రకరణం ప్రకారం ప్రజలు చెల్లించే పన్నులను ఏ ఒక్క మతాన్నయినా ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉపయోగించకూడదు. "ప్రభుత్వ నిధుల ద్వారా నిర్వహిస్తున్న అన్ని విద్యా సంస్థలలో, ఏవిధమైన మత బోధనా జరపకూడదు" అని 28వ ప్రకరణం నిర్దేశిస్తుంది. మిగిలిన ప్రభుత్వ గుర్తింపు పొందిన (ప్రభుత్వ గుర్తింపు లేకుండా ఏ విద్యాలయమూ నడపకూడదు) లేదా ప్రభుత్వ నిధులు పొందుతున్న ఏ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థి అయినా తనంతట తను ఇష్టప్రకారం అంగీకరిస్తే తప్ప, మత బోధనలకు హాజరు కావాలని గానీ, ప్రార్థనలలో పాల్గొనాలని గానీ ఒత్తిడి చేయకూడదు. ఒక వేళ విద్యార్థి మైనర్ అయిన పక్షంలో తల్లిదండ్రులు/ గార్డియన్ అనుమతి పొందకుండా పాల్గొనేట్లు చేయకూడదు. రాజ్యం అవసరమని భావించేట్లయితే మతంలో, లేదా అన్ని మతాలలో సంస్కరణలకు పూనుకోవచ్చు. 1955, 1956 సంవత్సరాల్లో వివిధ చట్టాల ద్వారా పార్లమెంటు హిందూమతంలో సామాజిక సంస్కరణలను తెచ్చింది. ఇటీవల 'తలాక్' పద్ధతిపై ఒక చట్టం ముందుకు తెచ్చారు. రాజ్యాంగంలోని 44వ ప్రకరణం అన్ని మతాలవారికీ ఒకే రకమైన పౌరస్మృతిని ఏర్పరచాల్సిన బాధ్యతను రాజ్యం మీద ఉంచింది. ప్రజాస్వామ్య ప్రగతికి ఇదెంతో అవసరం.

సాంస్కృతిక, విద్యా హక్కులు: 29వ ప్రకరణం ప్రకారం, భారత దేశంలో నివసిస్తున్న పౌర సముదాయంలోని వారికి , విద్యా సంస్థల్లో 'మతం, కులం, భాషా ప్రాతిపదికన' ఎవరికీ ప్రవేశం నిరాకరించకూడదు. 30వ ప్రకరణం ప్రకారం మత పరంగా కానీ, భాషా పరంగా కానీ, అల్పసంఖ్యాక వర్గంగా ఉన్నవారు తమకు నచ్చిన విధంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేసుకుని నిర్వహించవచ్చు. వీరికి సహాయం చేసే విషయంలో రాజ్యం ఎటువంటి విచక్షణ లేకుండా సహాయం చేయాలి.

రాజ్యాంగ పరిహారపు హక్కు: 32వ ప్రకరణం రాజ్యాంగ పరిహారపు హక్కులను

వివరించింది. రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రాథమిక హక్కులు ఉత్త మాటలుగా మిగిలిపోతే అర్థం లేదు. వాటిని అమలు పరిచే యంత్రాంగం కావాలి. అందుకోసం సుప్రీంకోర్టుకు, హైకోర్టుకూ ఈ రిట్లను జారీ చేసే అధికారం ఇచ్చారు. 'ఈ ప్రకరణం కింద రాష్ట్ర శాసనాల రాజ్యాంగ బద్ధతను విచారించే అధికారం సుప్రీంకోర్టుకు లేదు' అనే 32ఎ (42వ రాజ్యాంగ సవరణలో చేర్చారు) ను 1977లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసివేసి సర్వోన్నత న్యాయస్థానానికి సంపూర్ణ అధికారాలు ఇచ్చారు. ఈ ప్రాథమిక హక్కుల రక్షణ రిట్లను ముందుగా హైకోర్టు విచారిస్తుంది. రిట్లు కింది విధంగా ఉన్నాయి.

(1) హెబియస్ కార్పస్: నిర్బంధంలో ఉన్న వ్యక్తిని న్యాయస్థానం ముందుకు తేవాలనే ఆదేశం. అక్రమంగా లేదా చట్ట వ్యతిరేకంగా నిర్బంధించిన వ్యక్తులను న్యాయస్థానంలో హాజరు పరచమనే ఆదేశాలు పొందడానికి ఈ రిట్‌ను దాఖలు చేస్తారు. దీని ప్రకారం బాధ్యుడైన ప్రభుత్వాధికారి ఆ వ్యక్తిని సశరీరంగా న్యాయస్థానంలో హాజరు పరచాలి.

(2) మాండమస్: ఒక సంస్థ, లేదా ప్రభుత్వ అధికారి, తన విధి ప్రకారం చేయాల్సిన పనులను చేయకుండా ఉన్నట్లయితే, ఆ సంస్థ లేదా అధికారి తన విధ్యుక్తధర్మాన్ని నిర్వహించాలనే ఆదేశాల కోసం ప్రభుత్వాధికారులకు ఈ రిట్ జారీ చేస్తారు.

(3) ప్రొహిబిషన్: అధికార పరంపరలోని ఒక ఉన్నత న్యాయస్థానమ్మ తన కింది న్యాయస్థానం విచారిస్తున్న ఏ కేసునయినా ఏవైనా సహేతుకమైన కారణాల వల్ల విచారణ నిలుపు చేయాలంటూ ఇచ్చే ఆదేశం.

(4)సెర్షియోరారి: ఒక హైకోర్టు కానీ సుప్రీంకోర్టు కానీ కింది న్యాయస్థానం ఇచ్చిన తీర్పులోని సమంజసత్వాన్ని పరిశీలించి నిర్ణయించడం కోసం ఈ రిట్ ఉపయోగిస్తారు. దిగువ కోర్టు తన పరిమితులు మించి అధికార నిర్వహణ చేస్తే కూడా దీన్ని ఉపయోగిస్తారు.

(5) కో వారంటో: ఏ వ్యక్తీ అయినా అర్హత లేకుండా చట్టరీత్యా పొందిన పదవిలో కొనసాగుతూ అధికారాన్ని చెలాయించడాన్నినివారించి సదరు వ్యక్తిని పదవీచ్యుతుని చేసేందుకు ఈ రిట్ వేస్తారు.

ప్రాథమిక హక్కుల విషయంలో న్యాయస్థానాలకూ, పార్లమెంటుకూ అనేక వివాదాలు నడిచాయి. అధికారంలో ఉన్నవారు 'ప్రజా ప్రయోజనం' అనే పదాన్ని ఉపయోగించుకుని 31(బి) ప్రకారం 9వ షెడ్యూల్ లో నివారక నిర్బంధ చట్టం (ప్రివెన్షన్ డిటెన్షన్ ఏక్టు) వంటి అనేక చట్టాలను చేరుస్తూ పోయారు. వీటి సంఖ్య 234 దాటిపోయింది. ఇవి ప్రజల రాజ్యాంగబద్ధ హక్కుల్ని అణచివేస్తున్నాయి. ఈ 9వ షెడ్యూల్ పై 2007 జనవరి 12వ తేదీన సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. దీని ప్రకారం ఏ చట్టమైనా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చకూడదని తీర్పు వెలువరించింది. 'ప్రాథమిక హక్కులలోని పరిమితులకు సంబంధించి, ప్రజానీకపు శాంతి బద్రతల దృష్ట్యా' అనే పదాన్ని పాలకుల ప్రయోజనాలకోసం వారి ఇష్ట ప్రకారం అన్వయింపజేసి అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చారు.

సమానత్వపు హక్కుల్లో భాషకు సంబంధించిన అంశం లేకపోయినా హిందీని రాజభాషగా చేసి, దానిని ప్రజలపై బలవంతంగా రుద్దడానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయి. స్కూలు స్థాయి నుంచీ హిందీ భాషను నేర్చుకోవాలని నిబంధన విధించారు. ఆందోళనల ఫలితంగా ఉత్తరాది రాష్ట్రాల్లోని బడులలో కూడా దేశంలోని ఏదో ఒక ఇతర భాష నేర్చుకోమనే నిబంధన పెట్టారుగానీ అది ఎక్కడా అమలవుతున్న దాఖలాలు కనబడటంలేదు. తమిళనాట బడులలో హిందీ తీసివేశారు. తెలుగు రాష్ట్రాల్లో హిందీ బోధన అమలవుతోంది. రాజ్యాంగంలో కాలక్రమేణా సవరణల ద్వారా కొన్ని కొత్త భాషలను చేర్చడం ద్వారా (2008 నాటికి) అధికార భాషలుగా 22 భాషలను గుర్తించారు. మరో 39 భాషలవారినుంచి తమ భాషలను కూడా అధికార భాషలుగా గుర్తించమనే డిమాండ్ ఉంది. దేశంలో ప్రస్తుతం హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాషగా తెలుగును అధికారికంగా గుర్తించారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వేలతో సహా అనేక కేంద్ర సర్వీసులకు సంబంధించి ఇంగ్లీషు, హిందీ భాషలలో మాత్రమే ఆబ్జెక్టివ్ ప్రశ్నా పత్రాలు ఉంటున్నాయి. బహుళ సమాధానాలలో ఒకదానిని ఎంచుకునే ఆబ్జెక్టివ్ తరహా పరీక్షా విధానంలో ముఖ్యంగా దీర్ఘంగా ఉండే ప్రశ్నను అవగాహన చేసుకోవడం ముఖ్యం. మాతృభాషలో ప్రశ్నా పత్రాలు ఉండటం వల్లనే అనేక కేంద్ర సర్వీసులలో తొంభై శాతానికి పైగా ఉత్తరాదివారే ఎంపిక అవుతున్నట్లు ఇటీవలి సర్వే నివేదికలు తెలుపుతున్నాయి. 2017లో గుజరాత్ ఎన్నికలముందు 'గుజరాతీ' భాషలో కూడా పరీక్షా పత్రాల తయారీ వెసులుబాటు కల్పించినట్లు వార్తలు తెలుపుతున్నాయి. 2018 ఫిబ్రవరిలో రైల్వేలో 2500 ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువడింది. పరీక్షలు మాత్రం కేవలం హిందీ, ఇంగ్లీషు భాషల్లో మాత్రమే నిర్వహిస్తారట. అందువల్లనే దక్షిణాది రాష్ట్రాల వాళ్ళు ఐదు శాతం కూడా ఎంపిక కావడంలేదు. ఉద్యోగాలన్నీ ఉత్తరాదివాళ్ళే తన్నుకు పోవడానికి ఈ భాషా వివక్షే కారణం. మిగతా భాషలను "ప్రాంతీయ భాషలు" అంటూ కించపరుస్తున్నారు.

కనీసం రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో ఉన్న గుర్తింపు పొందిన భాషలు అన్నింటిలోనూ పరీక్షా పత్రాలు ఉండేట్లు చూడాలి, లేదా ప్రతీ రాష్ట్రానికీ ఇన్ని ఉద్యోగాలని ప్రాదేశిక రిజర్వేషన్లు పొందుపరచాలి.

ప్రాథమిక హక్కుల్లో ముఖ్యంగా ఉండితీరాల్సిన "పనిచేయడానికి హక్కు, ఆహారం పొందే హక్కు, విశ్రాంతి హక్కు, నిరుద్యోగ భృతి పొందే హక్కు," వంటి ముఖ్యమైన సామాజిక ఆర్థిక న్యాయానికి దోహదం చేసే హక్కులు లేవు. ఉన్నహక్కులకు విధించిన పరిమితుల దృష్ట్యా వీటికి 'పరిమిత ప్రాథమిక హక్కులు' అని పేరు పెట్టాలని కొందరు విమర్శకులు సూచించారు. ఇంకా చెప్పాలంటే, రాజ్యాంగంలోని 39(బి) ప్రకరణం దేశంలోని సహజ ఒనరులను దేశ సంపద, "ప్రజల ఉమ్మడి ఆస్తి"గా పేర్కొంది. కానీ వాస్తవంలో ఇట్లా అమలు జరగటం లేదు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఇన్ని దశాబ్దాలలో 'చట్ట సమానత్వాన్ని, ప్రాథమిక హక్కులను' భారత దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థ ఎట్లా కాపాడుతున్నాయి? కార్మికులు, ఆదివాసులు, మూలవాసులు, భూనిర్వాసితులు... ఇట్లా ఏ సముదాయం ఎప్పుడు ఆందోళనకు దిగినా, వందలు, వేల సంఖ్యలో ఉన్న ప్రజానీకపు ప్రయోజనాలనుగానీ, వారి ఆందోళన/ పోరాటాలకు గల రాజకీయార్థిక సామాజికాంశాలను గానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రాజ్యం, రాజ్య యంత్రాంగం, భూ,పారిశ్రామిక, కార్పొరేట్ శక్తుల పక్షం వహించి, నిర్దాక్షిణ్యంగా హింసాయుత దమనకాండతో నెత్తుటి ఏరులు పారించి మరీ ప్రజల ఆకాంక్షలను అణచివేస్తోంది. స్వాతంత్ర ఉద్యమ కాలంనాటి ఉదారవాద ప్రజాస్వామ్య తత్వవేత్తలు అందించిన 'వికేంద్రీకరణ' భావన కనబడకుండా పోయి "అధికార కేంద్రీకరణ" నానాటికీ ఎక్కువవుతూ భజన పరుల స్వామ్యాన్ని సృష్టిస్తోంది.

ఆదేశిక సూత్రాలు – పౌరుల ప్రాథమిక విధులు

రాజ్యాంగపు నాలుగవ భాగంలోని 36 నుంచీ 51 ప్రకరణాలలో ఆదేశిక సూత్రాలు (నిర్దేశిక నియమాల)ను పొందుపరిచారు. రాజ్యం ముందు ముందు ఏమేమి చేయాలనే విషయమై రాజ్యాన్నినిర్దేశిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలే నిర్దేశిక సూత్రాలు. వీటిని అమలు పరచకపోవడం నేరం కాదు. వీటి అమలును ప్రభుత్వాల విచక్షణకు వదలివేశారు. ఇవి ప్రాథమిక హక్కుల్లా న్యాయ స్థానాల ద్వారా అమలుచేయించుకోవడం సాధ్యం కాదు. కానీ వాస్తవంగా ప్రజాస్వామిక విలువలతో, జనసామాన్యానికి మేలు చేసే అంశాలు ఎక్కువగా ఈ నిర్దేశిక నియమాల్లోనే ఉన్నాయి.

వీటిలో ముఖ్యమైనవి: ప్రజలకు సామాజిక ఆర్థిక న్యాయం కలిగించడానికి రాజకీయ న్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలి. యువతీ యువకుల ఆరోగ్య రక్షణకు పాటుబడటమే కాకుండా, వారు సాంఘిక నేరాలకు, దుర్వ్యసనాలకూ లోనుకాకుండా చూడాలి. నిరుద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకూ జీవన భృతి చెల్లించాలి. పని చేయగలిగినవారందరికీ తగిన పని చూపించాలి. విద్యా హక్కును అందరూ ఉపయోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలి. పని చేయడానికి తగిన వాతావరణాన్ని, హేతుబద్ధమైన పనిగంటలనూ ఏర్పరచాలి. కార్మికులందరి సంపూర్ణ మానసిక, శారీరక, సామాజిక, సాంస్కృతిక వికాసానికి చర్యలు తీసుకోవాలి. కుటీర పరిశ్రమలు స్థాపించి కార్మికులకు పని కల్పించాలి. ఇవి సామ్యవాద భావనలతో కూడినవి.

పంచాయితీరాజ్, స్థానిక సంస్థలను ప్రగతిపథంలో నడిపించి, సమగ్ర గ్రామీణాభివృద్ధికి పాటుబడాలి. గ్రామాల్లో వ్యక్తులుగా గానీ, బృందాలుగా గానీ కుటీర పరిశ్రమలు స్థాపించేందుకు దోహద పడాలి. బడుగు, బలహీన వర్గాల విద్యా సామాజికాభివృద్ధిపై శ్రద్ధ వహించాలి. మత్తుకలిగించే హానికర పదార్థాలనుంచీ ప్రజలకు రక్షణ కల్పించాలి. వ్యవసాయం, పాడి పరిశ్రమలను ఆధునిక శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి, గోవులు, ఇతర పెంపుడు జంతువుల వధను నిషేధించాలి. పర్యావరణాన్ని,

అడవులను, అడవి జంతువులనూ రక్షించడానికి చర్యలు తీసుకోవాలి. జాతీయంగా చారిత్రిక ప్రాధాన్యమున్న ప్రదేశాలు, కట్టడాలను పరిరక్షించాలి. ఇవి గాంధేయ వాద నియమాలు.

దేశజనులందరికీ వర్తించే విధంగా ఉమ్మడి పౌరన్యాయ చట్టాల్ని ఏర్పరచాలి. పద్నాలుగేండ్ల లోపు వయసు ఉన్న పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యా సదుపాయాలు కల్పించాలి. కార్యనిర్వాహక శాఖను న్యాయశాఖ నుంచి విడదీసేందుకు చర్యలు చేపట్టాలి. ప్రపంచ శాంతి భద్రతలకై పాటుబడటం, అన్ని రాజ్యాలతో గౌరవకరంగా దౌత్య సంబంధాల నిర్వహణ, అంతర్జాతీయ చట్టాలను గౌరవించడం, అంతర్జాతీయ వివాదాలను మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరించుకోవడం. ఇవి ఉదారవాద నియమాలు. 1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా పిల్లలకు, యువతకు, మేలుచేసే అంశాలతోబాటు సామాజిక న్యాయం, పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడం వంటి కొన్ని అంశాల్ని చేర్చారు. సామాజిక ఆర్థిక న్యాయానికి ఇవి అవసరం, కానీ ఈ ఆదేశిక సూత్రాలను ప్రాథమిక హక్కుల లాగా రాజ్యం తప్పని సరిగా అమలు చేయాలనే ఆదేశాలు లేవు.

పౌర హక్కులకూ నిర్దేశిక నియమాల అమలుకూ మధ్య వైరుధ్యాలు అనేక పర్యాయాలు న్యాయ వ్యవస్థకు పార్లమెంటుకూ మధ్య ఘర్షణలకు దారితీసాయి. శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన 1971లో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచింది. ఆ తరువాత నిర్దేశిక నియమాల అమలుకోసం ప్రాథమిక హక్కులు అడ్డురాకుండా రాజ్యానికి అపరిమిత అధికారాలు కట్టబెడుతూ రాజ్యాంగానికి 24, 25వ సవరణలు తెచ్చారు. ఈ సవరణల ప్రకారం న్యాయస్థానానికి గల న్యాయసమీక్షాధికారం కూడా తీసివేశారు. ఇవి అతి దారుణమైన సవరణలుగా విమర్శకు గురి అయ్యాయి. పౌరుల స్వేచ్ఛ హక్కుకు కూడా ప్రమాదం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఇదే అంశానికి సంబంధించి, కేరళకు చెందిన కేశవానంద భారతి కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది.

న్యాయస్థానం ఈ కేసులో తీర్పు చెబుతూ, రాజ్యాంగ సవరణలు రాజ్యాంగపు మౌలిక స్వరూపాన్ని మార్చకూడదనీ, సవరణ చట్టంలో చేర్చిన న్యాయస్థానానికి గల 'న్యాయసమీక్షాధికారం' తీసివేయడం చెల్లదనీ తీర్పు ఇచ్చింది. దీంతో ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి, రాజ్యాంగానికి 42వ సవరణ చేసి, తిరిగి సర్వోన్నత న్యాయస్థానానికి గల న్యాయసమీక్షాధికారాన్ని రద్దు చేసి, నిర్దేశిక నియమాల అమలు పేరుతో పౌరుల ప్రాథమిక హక్కుల్ని కాలరాశారు. అనంతరం 1977లో జరిగిన

సాధారణ ఎన్నికలలో అధికారానికి వచ్చిన జనతా పార్టీ 44వ రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని పునరుద్ధరించారు.

నిర్దేశిక నియమాలు అస్పష్టంగా ఉన్నాయి. కొన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ అవసరాలకోసం అయినా వీటిని కొంతమేర అమలు జరిపాయి. రెండున్నర దశాబ్దాల క్రితం ప్రపంచీకరణ, నూతన ఆర్థిక విధానాలు ప్రవేశించే కాలం వరకూ అనేక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా బడుగు వర్గాల అభ్యున్నతికి, పేదరిక నిర్మూలనకు, సాంఘిక సంక్షేమానికీ కొన్ని చర్యలు చేపట్టి సంక్షేమరాజ్యం దిశగా నిర్దేశిక నియమాల అమలుకు అరకొరగానయినా పాటుబడ్డాయి. ఇటీవలికాలంలో సరళీకృత ఆర్థిక విధానాలతో ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తుండటంతో, అనేక సంక్షేమ పథకాలు, రాయితీలు మరుగున పడిపోతున్నాయి. అనేక సంక్షేమ పథకాలను ప్రయివేటీకరణ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధానమైన విద్య, ఆరోగ్య రంగాల్లో ఈ పరిస్థితి మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. 2018 కేంద్ర బడ్జెట్లో, పేదలకు సరయిన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయడానికి బదులు, వైద్య బీమా పథకాన్ని ప్రయివేటు పరం చేయడాన్ని మనం చూస్తున్నాం. ఈ రకమైన ప్రైవేటీకరణ పద్ధతులు లాభాపేక్షయే ధ్యేయంగా పనిచేసే కార్పోరేట్ వైద్యశాలలకే ఉపయోగమన్నది ఎవరూ కాదనలేని సత్యం.

ప్రాథమిక విధులు:

హక్కులు, విధులూ అనేవి ఒకే నాణేనికి ఉన్న బొమ్మ, బొరుసుల వంటివి. రాజ్యాంగం రాసినప్పుడు 'సహేతుక పరిమితులు' అనే అంశాల్లో పౌరుల బాధ్యతలు అంతర్గతంగా ఉన్నాయనే భావనతో రాజ్యాంగ నిర్మాతలు ఈ అంశాన్ని చేర్చలేదు. 1976లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగంలో 51ఎ ప్రకరణం చేర్చడం ద్వారా ప్రాథమిక విధులను రాజ్యాంగంలో భాగంగా పొందుపరిచారు. 2002వ సంవత్సరంలో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విధులలో పిల్లల విద్యకు సంబంధించి మరో అంశాన్ని చేర్చారు-

ప్రతీ భారతీయుడు ఈ క్రింది ప్రాథమిక విధులు పాటించాలి. -51ఎ ప్రకరణం.

(ఎ) రాజ్యాంగ విధేయతతో, రాజ్యాంగ ఆశయాలను, సంస్థలను, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్నీ గౌరవించడం.

(బి) స్వాతంత్ర్య పోరాట కాలపునాటి, ఉన్నత ఆదర్శాల స్ఫూర్తితో ముందుకు సాగటం.

(సి) భారత దేశ సార్వభౌమత్వం, సమగ్రత, ఐక్యతలను సమర్థించడం, కాపాడటం.
(డి) దేశాన్ని రక్షించడం, కోరినపుడు జాతిసేవకు ముందుండటం.
(ఇ) దేశ ప్రజలందరి మధ్యనా మత, భాషా, ప్రాంతీయ వైరుధ్యాలు లేకుండా, అన్యోన్యత, సోదర భావాలను పెంపొందించడమ్మ స్త్రీల గౌరవానికి భంగకరమయ్యే ఆచారాలు వదిలి పెట్టడం.
(ఎఫ్) సుసంపన్నమైన మన బహుళ సంస్కృతినీ, సంప్రదాయాలనూ గౌరవించి, రక్షించడం.
(జి) అడవులు, చెరువులు, నదులు, అడవి జంతువులతో సహా అడవులు, సహజ పర్యావరణాన్ని రక్షించడం, అన్ని జీవుల పట్ల దయతో వ్యవహరించడం.
(హెచ్) శాస్త్రీయ చైతన్యాన్ని, మానవతావాదాన్ని, పరిశీలనా తత్వాన్ని, సంస్కరణాత్మక దృక్పథాన్నీ పెంపొందించుకోవడం.
(ఐ) ప్రభుత్వ ధనాన్ని రక్షించడం, హింసామార్గాన్ని విడనాడటం.
(జె) వ్యక్తిగతంగా, సామూహికంగా జరిపే అన్నిచర్యలలోనూ, దేశ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడటం, తద్వారా దేశాన్ని ఉన్నత స్థితికి తీసుకు వెళ్లేందుకు దోహదపడటం.
(కె) ఆరునుంచీ పద్నాలుగేండ్ల మధ్య వయసున్న పిల్లలకు ఆ బిడ్డ తల్లిదండ్రులు/ గార్డియన్ చదువుకునే అవకాశాలు కల్పించాలి.

పై ప్రాథమిక బాధ్యతలను పాటించడం ప్రతీ భారతీయుని విధి. ఈ విధులకు న్యాయ బద్ధత లేకపోవడం, పాటించకపోతే ఎటువంటి శిక్ష విధించాలనే విషయాలు పొందుపరచక పోవడంతో ఇవి నైతిక సూత్రాలుగానే మిగిలిపోయాయి. ఇక కొన్ని సూత్రాలు అన్వయించుకోవడానికి క్లిష్టతరంగా ఉన్నాయి. వీటిలో లోపాలు ఉన్నప్పటికీ ప్రజాస్వామిక ప్రభుత్వంలో ప్రజల ప్రవర్తనకు దిశా నిర్దేశం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

భారత రాష్ట్రపతి

బారత రాజ్యాంగ నిర్మాతలు బ్రిటన్ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ పద్ధతిలో ఒకరు రాజ్యాధినేత , మరొకరు ప్రభుత్వాధినేత. బ్రిటన్‌లోని నామమాత్ర రాజరిక పద్ధతి ఇక్కడి రాష్ట్రపతి పదవి పద్ధతికి దగ్గరగా ఉంది. భారత రాష్ట్రపతిగా పోటీ చేయాలంట్మే ఆ వ్యక్తికి భారత దేశ పౌరసత్వం ఉండి, 35 సంవత్సరాలు పైబడిన వయసు ఉండి, రాజ్యంలో ఏ లాభసాటి పదవిలోనూ లేకుండా, లోక్ సభకు పోటీ చేయడానికి కావాల్సిన అర్హతలు కలిగి ఉండాలి.

పార్లమెంటులోని రెండు సభలలో ఎన్నికైన సభ్యులు, రాష్ట్రాల విధాన సభలలోని ఎన్నికయిన సభ్యులూ, ఓటర్లుగా ఉండే ఒక ఎన్నికల గణం, నైష్పొత్తిక ప్రాతినిధ్య ప్రాతిపదికన ఒక ఓటు బదిలీ చేసే విధానంలో రహస్య బ్యాలెట్ ద్వారా రాష్ట్రపతిని ఎన్నుకొంటుంది. ఐతే ఎన్నిక కాకుండా నియామకమైన సభ్యులకు (ఉద్మా రాష్ట్రపతి నియమించిన ఆంగ్లో ఇండియన్ సభ్యులు) ఓటు చేసే హక్కు లేదు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించే వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయాలి. ఈయన పదవీకాలం ఐదేళ్ళు. ముందుగా రాజీనామా చేసేట్లయితే తన రాజీనామాను ఉపరాష్ట్రపతికి అందజేస్తూ, దాని నకలును లోక్ సభ స్పీకర్‌కు కూడా పంపాలి. రాజ్యాంగాన్ని అతిక్రమించిన ఆరోపణలపై పార్లమెంటులో మహాభియోగ తీర్మానం ఆమోదించి రాష్ట్రపతిని పదవినుంచి తొలగించవచ్చు. ఇటీవల 2018 ఫిబ్రవరిలో ఆమోదించిన చట్టం ప్రకారం రాష్ట్రపతికి నెలకు ఐదు లక్షల రూపాయల జీతం లభిస్తుంది.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి సర్వాధికారాలూ ఉన్నాయి. ఈయన కేంద్ర ముఖ్య కార్యనిర్వహణాధికారి. సమస్త ఉత్తర్వులూ ఆయన పేరిటే వెలువడుతాయి. కానీ 74(1)ప్రకరణం ప్రకారం, ''రాష్ట్రపతి తన అధికార విధులన్నిటినీ ప్రధానమంత్రి నాయకత్వంలో పనిచేసే మంత్రి మండలి సలహాతో నిర్వహించాలి.'' కొండవీటి చాంతాడంతటి జాబితాతో రాష్ట్రపతి అధికారాలను చెప్పిన రాజ్యాంగమ్మ ఈ

'మంత్రిమండలి సలహాపై' అనే ఒక్కమాటతో ఆయన అధికారాలను పరిమితం చేసి, నిజమైన అధికారాన్ని ప్రధాని నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గానికి కట్టబెట్టింది. ఇంతమాత్రాన రాష్ట్రపతి పదవి పూర్తిగా అలంకారప్రాయమైనదేనని అనలేం. రాజ్యాంగ అధినేతగా అత్యవసర పరిస్థితి వంటి కొన్ని సమయాల్లో ఆయనకు విశేషాధికారాలు ఉన్నాయి. రాజ్యాంగంలో పేర్కొనకపోయినా రాష్ట్రపతి అధికారాలను ఐదు రకాలుగా చెప్పవచ్చు. అవి (1) సాధారణ కార్య నిర్వాహక విధులు, (2) శాసనాధికారాలు, (3) ఆర్థికాధికారాలు, (4) న్యాయాధికారాలు, (5) అత్యవసర పరిస్తితి అధికారాలు.

సాధారణ పరిస్తితుల్లో నిర్వహించే అధికారాలను సాధారణాధికారాలుగా చెప్పవచ్చు. ప్రధాని, మంత్రులు, ఇతర మంత్రులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, కంప్ట్రోలర్ %ఇ% ఆడిటర్ జనరల్, యు పీఎస్ సి అధ్యక్షుడు, సభ్యులు, ప్రధాన ఎన్నికల కమిషనర్, సభ్యులూ వంటి రాజ్యాంగ పదవులు చేపట్టే వారిని నియమించడాలు సాధారణ అధికారాలకిందకు వస్తాయి. పార్లమెంటు ఉభయ సభలను సమావేశ పరచడం, లోక్ సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లను సభ్యులుగా నియమించడం, పార్లమెంటు సభ్యుల అనర్హతను నిర్ణయించడం, పార్లమెంటు సమావేశంలో లేనపుడు ఆర్డినెన్సులు జారీ చేయడం, లోక్ సభలో ఆర్థిక బిల్లులు ప్రవేశ పెట్టేందుకు అనుమతి మంజూరు చేయడం, గవర్నర్లు పంపిన రాష్ట్రాలకు చెందిన బిల్లులను ఆమోదించడం లేదా తిరస్కరించడం, రాజ్యాంగ సవరణ బిల్లులకు ఆమోదం తెలపడం వంటివి శాసనాధికారాలుగా చెప్పుకోవచ్చు.

ప్రతీ ఐదు సంవత్సరాలకూ ఒకసారి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం, ద్రవ్య బిల్లులకు ముందస్తు అనుమతి ఇవ్వడం, భారత కంటిన్జెన్సీ నిధులపై ఆజమాయిషీ, తదితరాలు ఆర్థికాధికారాలుగా చెప్పుకోవచ్చు. మరణ శిక్షతో సహా ఏ శిక్షనైనా రద్దు చేయడానికి, మార్చడానికీ, వాయిదా వేయడానికీ ఉన్న అధికారాలను, రాజ్యాంగానికి సంబంధించి కానీ ఏ ఇతర విషయంపై కానీ సుప్రీంకోర్టు సలహా తీసుకోవడం వంటివి న్యాయాధికారాలుగా భావించ వచ్చు. రాజ్యాంగంలోని 18వ భాగం ప్రకారం రాష్ట్రపతికి మూడురకాల అత్యవసరాధికారాలు ఉన్నాయి. అన్మి యుద్ధం, సాయుధ తిరుగుబాట్లు, దండయాత్రల వల్ల ఉత్పన్నమైనది (352వ ప్రకరణం), ఒక రాష్ట్రంలో రాజ్య యంత్రాంగం పని చేయడం లేదని భావించినపుడు రాష్ట్రాల్లో విధించే అత్యవసర పరిస్థితి (356వ ప్రకరణం), ఆర్థిక అత్యవసర పరిస్థితి (360వ ప్రకరణం). అయితే ఈ అధికారాలు ప్రధాని నాయకత్వంలోని మంత్రిమండలి సలహాపై మాత్రమే నిర్వర్తించాలి.

ఈ అత్యవసర పరిస్థితిని ఎంతో అవసరమైతే తప్ప ఉపయోగించకూడదు. ఇందిరాగాంధీ హయాంలో 1975లో విధించిన అంతరంగిక అత్యవసర పరిస్థితి తీవ్ర విమర్శలకు లోనయింది. అలాగే తమకు నచ్చని రాజకీయ పార్టీలను అధికారంలోంచి దించడానికి అధికారంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాలూ అక్రమంగా రాష్ట్రపతి పాలనను విధించాయనే విమర్శలున్నాయి. 44వ రాజ్యాంగ సవరణ అత్యవసర పరిస్థితి ప్రకటించడానికి కొన్ని పరిమితులు ఏర్పరిచింది. అత్యవసర పరిస్థితి సమయంలో కూడా ప్రాథమిక హక్కులలోని 20,21 ప్రకరణాల్లో పేర్కొన్న జీవించే స్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛ రద్దు కావు.

ఉప రాష్ట్రపతి

ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి రాష్ట్రపతి పదవికి నిర్దేశించిన అర్హతలు కావాలి. పదవీకాలం ఐదేళ్ళు. పార్లమెంటు ఉభయ సభలలోని శాసన సభ్యుల ఎన్నికల గణం ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటుంది. రాజ్యసభ ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని తొలగించవచ్చు. ఈ తీర్మానాన్ని లోక్ సభకూడా ఆమోదించాలి. ఈయన జీతాన్ని గురించి రాజ్యాంగంలో లేదు. ఐతే తను రాజ్యసభ అధ్యక్షుని హోదాలో రెండవ షెడ్యుల్ లో నిర్ణయించిన మేరకు జీతం పొందుతాడు. 2018 సంవత్సరం ఫిబ్రవరిలో ఆమోదించిన చట్టం ప్రకారం ఉపరాష్ట్రపతి నెలకు నాలుగు న్నర లక్షల జీతం పొందుతాడు. ఏకారణం చేతనయినా రాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు, రాష్ట్రపతి విధులు నిర్వహించే సమయంలో రాష్ట్రపతికి వచ్చే జీతభత్యాలు ఉపరాష్ట్రపతికి లభిస్తాయి. ఉపరాష్ట్రపతికి రాజ్యాంగంలో ప్రత్యేక విధులేమీ చెప్పలేదు. రాజ్య సభ అధ్యక్షునిగా పనిచేస్తాడు.

కేంద్ర పార్లమెంటు –
పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

అటు కేంద్రం లోనూ, ఇటు రాష్ట్రంలోనూ ప్రజలచేత ఎన్నికయిన ప్రతినిధులతో చట్ట సభలను రాజ్యాంగం ఏర్పాటు చేసింది. కేంద్రంలో రాష్ట్రపతి, రాజ్యసభ, లోక్ సభలను కలిపి 'పార్లమెంట్' అంటారు. ప్రధానంగా లోక్ సభ సభ్యులు ఎన్నుకున్న వ్యక్తి ప్రధానిగా ఉండి, ప్రధాని నాయకత్వంలోని మంత్రిమండలి ద్వారా నిర్వహణ కార్య కలాపాలు జరుపుతుంది. ఈ మంత్రిమండలి సమిష్టిగా పార్లమెంటుకు, ప్రధానంగా లోక్ సభకు బాధ్యత వహిస్తుంది. పార్లమెంటుకు ప్రభుత్వంపై పూర్తి నియంత్రణ ఉంటుంది. స్వయం ప్రతిపత్తి ఉన్న ఇతర రాజ్యాంగ సంస్థలకు చెందిన వారిని నియమించడం, అభిశంసించడం, తదితర అధికారాల ద్వారా నియంత్రణ కలిగి ఉంటుంది. భారతదేశ అధ్యక్షుని అధికారాల జాబితాను కొండవీటి చాంతాడంతటి పెద్దదిగా చెప్పిన్నా వీటన్నిటినీ "మంత్రి మండలి సలహా ప్రకారం చేయాలి" అన్న ఒక్క మాటతో మొత్తం పార్లమెంటుకు సమిష్టిగా బాధ్యత వహించే మంత్రిమండలికే నిజమైన అధికారాన్ని అప్పచెప్పింది. రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుని అధికారాలు పరిమితమేనని చెప్పుకోవచ్చు.

పార్లమెంటులో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్య సభ, నేరుగా ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులకు ప్రాతినిధ్యం వహించే లోక్ సభ, అనే రెండు విడి విడి సభలు ఉన్నాయి. రాజ్య సభను 'ఎగువ సభ' అనీ, లోక్ సభను 'దిగువ సభ' అనీ పిలుస్తారు. రాజ్యాంగంలోని 80వ ప్రకరణం రాజ్య సభను గురించి, 81వ ప్రకరణం లోక్ సభను గురించిన అంశాలను పొందు పరిచింది.

రాజ్య సభ నిర్మాణం: ప్రస్తుతం రాజ్య సభ సభ్యుల సంఖ్య 245. వీరిలో కళా, సాహిత్య, సాంస్కృతిక, శాస్త్ర విజ్ఞాన రంగాలకు చెందిన 12మందిని రాష్ట్రపతి నియమిస్తారు. సభ్యుల కనీస వయస్సు 30 సంవత్సరాలు. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే సభ్యులను ఆయా రాష్ట్రాల అసెంబ్లీ సభ్యులు నైష్పొత్తిక ప్రాతినిధ్య పద్ధతి ప్రకారం ఎన్నుకుంటారు. వీరికి ఇతర అలవెన్సులతోబాటు నెలకు లక్ష రూపాయల వేతనం లభిస్తుంది. రాష్ట్రాలతోబాటు కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా పార్లమెంటు చట్టం ద్వారా రాజ్య సభలో ప్రాతినిధ్యం కల్పించాలని రాజ్యాంగంలో ఉన్నప్పటికీ, డిల్లీ, పాండిచ్చేరీలకు తప్ప ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇంకా రాజ్య సభలో ప్రాతినిధ్యం కల్పించలేదు. ఈ సభలోని సభ్యులలో ప్రతీ రెండేళ్ళకు ఒకసారి మొత్తం సభ్యులలో మూడవవంతు పదవీకాలం పూర్తి కాగానే ఆ స్థానంలో కొత్తవారు ఎంపిక అవుతుంటారు. ఇది నిరంతరం కొనసాగుతుంటుంది కాబట్టి దీనిని శాశ్వత సభ అన్నారు. దీనికి అధ్యక్షునిగా ఉపరాష్ట్రపతి ఉంటారు.

ఆర్థిక బిల్లులకు సంబంధించిన అధికారాలను మినహాయించి, రాజ్య సభ అన్ని విషయాలలోనూ, లోక్ సభతో సమాన అధికారాలను కలిగి ఉంటుంది. పార్లమెంటుకు సంబంధించి రాష్ట్రాల జాబితాలోని అంశాలకు సంబంధించి, రాజ్య సభ 2/3 మెజారిటీతో ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. దీనిని 'కలరబుల్ లెజిస్లేషన్' అంటారు. 312 ప్రకరణం ప్రకారం కొత్తగా అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేయాలంటే, ముందుగా రాజ్య సభ 2/3వంతుల మెజారిటీతో ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. 352,356,360 ప్రకరణాల ప్రకారం అత్యవసర పరిస్థితి విధించిన పక్షంలో, లోక్ సభ రద్దయితే, రాజ్య సభ ఆమోదం మేరకే అవి అమలులోకి వస్తాయి.

లోక్ సభ

భారత ప్రజాస్వామ్యంలో దీనిని అతి కీలక పాత్ర వహించే వ్యవస్థగా చెప్పుకోవచ్చు. రాజ్యాంగంలోని 81వ ప్రకరణం లోక్ సభ నిర్మాణాన్ని నిర్దేశిస్తోంది. 530 మందికి మించకుండా రాష్ట్రాలనుంచి ఎన్నికయిన సభ్యులు, ఇరవైకి మించకుండా కేంద్ర పాలిత ప్రాంతాలనుంచి ఎన్నికయిన సభ్యులు, వారికి తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తే రాష్ట్రపతి నియమించిన ఇద్దరు నామినేటెడ్ సభ్యులతో కలిసి మొత్తం, గరిష్టంగా లోక్ సభలో 552 మంది సభ్యులు ఉండే వీలుంది. వీరి పదవీకాలం లోక్ సభ ఉన్నంతకాలన్నమాట అంటే అయిదు సంవత్సరాలు ఉంటుంది. ఒకవేళ సాధారణ కాలపరిమితికి ముందే లోక్ సభ రద్దయేట్లయితే వారి పదవీకాలం కూడా ముగుస్తుంది. ఇటీవల సవరించిన చట్టం ప్రకారం ఇతర అలవెన్సులు కాక వీరినెల జీతం లక్ష రూపాయలు. వీరి కనీస వయస్సు 25 సంవత్సరాలుగా నిర్దేశించారు. రాష్ట్రాల నుంచి సార్వత్రిక ఓటు హక్కు ద్వారా 18 సంవత్సరాల వయసు నిండిన వయోజన ఓటర్లు వేసే రహస్య బాలెట్ ద్వారా లోక్ సభ సభ్యులు ఎన్నికవుతారు. 1989లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు వేయడానికి వయోపరిమితిని 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు. ఓట్లు వేయడానికి ఇటీవల

ఎలెక్ట్రానిక్ యంత్రాలను ఉపయోగిస్తున్నారు. కేంద్ర ప్రాంతాలనుంచి వచ్చే సభ్యులను పార్లమెంట్ ఆమోదించిన శాసనం ప్రకారం ఎన్నుకోవాలి. 330,341,342 ప్రకరణాల ప్రకారం షెడ్యుల్డు కులాల, షెడ్యుల్డు జాతుల వారికి కొన్ని ఎంపిక చేసిన స్థానాల్లో రిజర్వేషన్లు కల్పించారు. మహిళలకు కూడా కొన్ని సీట్లు కేటాయించాలనే డిమాండ్ పై ఎన్ని ప్రయత్నాలు జరిగినా, ఏళ్ళు గడిచి పోతున్నా ఏమాత్రం ముందుకు సాగటం లేదు. 93వ ప్రకరణం ప్రకారం లోక్ సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్ గానూ, మరొకరిని డిప్యుటీ స్పీకర్ గానూ ఎన్నుకొంటారు. సాధారణంగా మెజారిటీ సాధించిన పార్టీకి సంబంధించిన వ్యక్తినే స్పీకర్ పదవికి ఎన్నుకొంటారు.

స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాలు జరపడానికి కావలసిన కనీస సభ్యుల సంఖ్య (కోరం) గా మొత్తం ఉన్నసభ్యులలో కనీసం పది శాతం మంది హాజరు కావాలి. దీనికి సంబంధించిన విషయాలు 100వ ప్రకరణంలో ఉన్నాయి. కోరం లేకపోతే సభాధ్యక్షుడు సభను వాయిదా వెయ్యాలి. కానీ అనేక సార్లు కోరం లేకుండానే పార్లమెంటులో అనేక బిల్లులు చట్టరూపం ధరించాయి.

ద్రవ్య వినిమయ బిల్లును ముందుగా లోక్ సభలోనే ప్రవేశ పెట్టాలి. మిగతా అన్ని బిల్లులనూ ఉభయ సభలలో ఎందులోనయినా పెట్టవచ్చు. కానీ సాధారణంగా అన్ని బిల్లులనూ ముందుగా లోక్ సభలోనే ప్రవేశ పెడుతుంటారు. ఏ బిల్లు అయినా రెండు సభల ఆమోదం పొందిన తరువాతే, రాష్ట్రపతి ఆమోదానికి పంపాలి. కేంద్ర జాబితా లోని అన్ని అంశాలపై చట్టం చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంది. ఉమ్మడి జాబితాలోని ఏ అంశం పైనయినా పార్లమెంటు చట్టం చేస్తే , రాష్ట్ర చట్టం రద్దయి పార్లమెంటు చట్టమే అమలవుతుంది. కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడం, చేర్చుకోవడమ్మ్ పౌరసత్వ నియమాల్లుమ్మ ఉద్యోగాలకు సంబంధించి నివాస అర్హతల్లుమ్మ సైనికులు, ప్రభుత్వోద్యోగుల ప్రాథమిక హక్కులపై పరిమితుల్లుమ్మ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల వ్యవహారాల్లుమ్మ లోక్ సభ కాలపరిమితి పెంచడమ్మ్ రాష్ట్ర విధాన మండలి ఏర్పాటు, లేదా రద్దు చేయడమ్మ్ ఆర్థిక మండలి వ్యవహారాల్లుమ్మ ఆర్డినెన్సులను శాసన రూపంలో ఆమోదించడం లేదా తిరస్కరించడమ్మ్ ఆర్థిక మండలి వ్యవహారాలూ వంటి అనేక శాసనాధికారాలున్నాయి. నెలకు 50వేల రూపాయలుగా ఉన్న పార్లమెంటు సభ్యుల నెలవారీ జీతాన్ని 2018 ఏప్రియల్ నుంచి లక్ష రూపాయలకు పెంచారు. ఇదికాక ఇతర అలవెన్సుల రూపంలో మరో లక్షకు పైగా అందుతాయి.

పార్లమెంటుకు విశేషమైన కార్యనిర్వహణ అధికారాలున్నాయి. ప్రధానమంత్రితో సహా మంత్రివర్గం లోక్ సభకు సమిష్టిగా బాధ్యత వహించాలి. వాయిదా తీర్మానాలు, అవిశ్వాస తీర్మానాల వంటివాటి ద్వారా లోక్ సభ మంత్రి వర్గంపై నియంత్రణ నెరపుతుంది. సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రి వర్గం జవాబుదారీతనం వహించాలి. లోక్ సభలో ఏదయినా బిల్లుకు వ్యతిరేకంగా మెజారిటీ సభ్యులు ఓటు వేస్తే ప్రభుత్వం రాజీనామా చేయాలి. సాధారణంగా లోక్ సభ సభ్యులే మంత్రులుగా ఉంటారు. అరుదుగా రాజ్య సభ సభ్యులు కూడా మంత్రులు కావచ్చు. 1966లో తొలిగా ప్రధాని పదవి చేపట్టిన ఇందిరాగాంధీ అప్పుడు రాజ్య సభ సభ్యురాలే. పార్లమెంటులో ఏ సభలోనూ సభ్యులు కానివారు ఆరు నెలలకు మించి సభలో సభ్యులుగా కొనసాగే వీలు లేదు.

కేంద్ర ఆర్థిక ఒనరులపై పార్లమెంటుకు విశేషాధికారాలున్నాయి. ముఖ్యంగా 264 నుంచి 301 వరకూగల ప్రకరణలు దీన్ని తెలియ చేస్తున్నాయి. కేంద్ర ఆగంతుక నిధి (కన్టింజన్సీ ఫండ్) ఏర్పాటు చేయడమ్మ్ కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులపై నియంత్రణ్మ బడ్జెట్ ఆమోదమ్మ్ కంప్ట్రోలర్ %ఇ% ఆడిటర్ జనరల్, ఆర్థిక సంఘం, పబ్లిక్ అకౌంట్ల కమిటీ, ఎస్టిమేట్ కమిటీల నివేదికలను పరిశీలించడం వంటి అనేక ఆర్థిక అధికారాలున్నాయి. పార్లమెంటుకు ప్రభుత్వంపై పూర్తి నియంత్రణ ఉంటుంది. స్వయం ప్రతిపత్తి ఉన్న ఇతర రాజ్యాంగ సంస్థలకు చెందిన వారిని నియమించడం, అభిశంసించడం, తదితర అధికారాల ద్వారా నియంత్రణ కలిగి ఉంటుంది. ముఖ్యంగా ఆర్థిక బిల్లుల విషయంలో లోక్ సభకు విశేషాధికారాలున్నాయి. ఆర్థిక బిల్లును ముందుగా లోక్ సభలోనే ప్రవేశ పెట్టాలి. లోక్ సభ ఆమోదం అనంతరం దాన్ని రాజ్య సభకు పంపుతారు. అక్కడ ఆమోదం పొందాక దాన్ని రాష్ట్రపతికి పంపుతారు. రాజ్య సభ ఆర్థిక బిల్లును ఆమోదించక పోయినా, 14 రోజుల లోపల తిప్పి పంపకపోయినా దాన్ని రెండు సభలూ ఆమోదించినట్లే పరిగణిస్తారు.

రాజ్యాంగంలోని 61వ ప్రకరణం ప్రకారం రాజ్యాంగ ధిక్కార ఆరోపణపై రాష్ట్రపతిని, సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో సహా న్యాయమూర్తులను మహాభియోగం ద్వారా తొలగించడమ్మ్ ఎన్నికల ప్రధాన నిర్వహణాధికారితో సహా ఎన్నికల అధికారులను, కంప్ట్రోలర్ %ఇ% ఆడిటర్ జనరల్ వంటి వారిని తొలగించడం వంటి వాటితో సహా పార్లమెంటుకు అనేక న్యాయపరమైన అధికారాలున్నాయి.

రాజ్యాంగ సవరణలకు సంబంధిన అధికారాలు

రాజ్యాంగ సవరణలకు సంబంధించి 368 ప్రకరణం ప్రకారం పార్లమెంటుకు

మాత్రమే అధికారం ఉంది. ఈ సవరణ బిల్లును ఏ సభలో అయినా ప్రవేశపెట్టవచ్చు. రెండు సభలూ ఆమోదించిన తరువాతనే రాష్ట్రపతి ఆమోదానికి పంపాలి. రాజ్యాంగాన్ని సవరించడానికి మూడురకాల పద్ధతులు ఉన్నాయి. అవి:

1. సాధారణ మెజారిటీ పద్ధతి:- కొత్త రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల సరిహద్దులను మార్చడం, విధాన మండలిని ఏర్పాటు చేయడం, రద్దు చేయడం, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, న్యాయమూర్తుల జీత భత్యాలకు సంబంధించిన అంశాలు, పౌరసత్వానికి సంబంధించిన అంశాలవంటి అనేక అంశాలపై సాధారణ మెజారిటీతో సవరణ చేయవచ్చు. దీనిని అధృఢపద్ధతి అంటారు.

2.ప్రత్యేక మెజారిటీ పద్ధతి:- సాధారణ మెజారిటీతో ఆమోదించగలిగే అంశాలు తప్ప 368 ప్రకరణం కింద ప్రత్యేకంగా పేర్కొన్న మిగతా అంశాలను సవరించడానికి ప్రత్యేక మెజారిటీ అవసరం అవుతుంది. దీని ప్రకారం లోక్ సభ, రాజ్య సభ రెండింటిలోనూ ఆయా సభ సభ్యుల మొత్తంలో (హాజరయిన వారిలో కాదు) సగం మందికి పైగా ఆమోదించాలి. విడివిడిగా రెండు సభలలోనూ సవరణ బిల్లుకు మొత్తం సభ్యుల్లో సగం మందికి పైగా అనుకూలంగా ఓటు వేసిన తర్వాత మాత్రమే దాన్ని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతారు. దీనిని పాక్షిక దృఢ పద్ధతి అంటారు.

3.కఠినమైన సవరణ పద్ధతి:- సమాఖ్య పద్ధతికి సంబంధించిన అంశాలు ఈ కోవలోకి వస్తాయి. రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి, కేంద్ర రాష్ట్రాల పాలనాధికారాలు, వాటి పంపిణీ, పార్లమెంటులో రాష్ట్రాల ప్రాతినిధ్యం, 368వ ప్రకరణానికి సవరణలు వంటి అంశాలు దీని కిందికి వస్తాయి. ఈ విధమైన సవరణ కిందికి వచ్చే అంశాలను ఉభయ సభలలోని ప్రతీ సభా మొత్తం సభ్యుల సంఖ్యలో సగం మందికి పైగా ఆమోదించిన తరువాత, ఆ సవరణను రాష్ట్రాల ఆమోదానికి పంపాలి. కనీసం సగం రాష్ట్రాలు ఆ సవరణకు ఆమోదం తెలియజేసిన తర్వాత మాత్రమే దానిని రాష్ట్రపతి ఆమోదానికి పంపాలి. దీనిని ధృఢమైన సవరణ పద్ధతి అంటారు.

కేంద్ర మంత్రిమండలి

భారత రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి నాయకత్వంలోని కేంద్ర మంత్రిమండలికి అత్యున్నత మైన కీలక అధికారాలుండే పాత్ర ఉంది. రాజ్యాంగంలోని 53వ ప్రకరణం ప్రకారం, సర్వాధికారాలూ రాష్ట్రపతికే ఉన్నప్పటికీ, రాష్ట్రపతి స్వయంగా తన ఇష్టప్రకారం వ్యవహరించే వీలు లేదు. 74వ ప్రకరణం ప్రకారం ప్రధాని నాయకత్వంలోని కేంద్ర మంత్రిమండలి సలహాపై మాత్రమే రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించాలి. రాజ్యాంగానికి జరిగిన 42వ సవరణలో రాష్ట్రపతి ఈ సలహాకు బద్ధుడై ఉండాలని మరింత స్పష్టంగా పేర్కొన్నారు. 44వ సవరణ ప్రకారం మంత్రి మండలి ఇచ్చిన సలహాను తిరిగి పరిశీలించమని కోరుతూ తిప్పి పంపవచ్చు. ఐతే, మంత్రి మండలి పరిశీలించి రెండవ సారి పంపిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించి తీరాలి. అంతేకాకుండా, 77(1) ప్రకరణలో, పరిపాలన అంతా రాష్ట్రపతి 'పేరిట' జరగాలని చెప్పటం కూడా రాష్ట్రపతి నామమాత్ర అధినేత అనీ, అన్ని అధికారాలూ ప్రదానమంత్రికే ఉన్నాయనీ స్పష్టం చేస్తోంది.

కేంద్ర మంత్రివర్గాన్ని మూడు స్థాయిలుగా విభజించారు: 1.కేబినేట్ మంత్రులు 2.రాజ్యమంత్రులు 3.సహాయ మంత్రులు. ఈ విభజన రాజ్యాంగంలో లేకపోయినా బ్రిటిషు పార్లమెంటులో ఉందికాబట్టి ఆ విధానాన్ని ఇక్కడా అమలు పరుస్తున్నారు. అత్యంత ప్రాబల్యమున్నవారిని కేబినేట్ మంత్రులుగా నియమిస్తారు. వీరి సంఖ్య సాధారణంగా 15 నుంచీ 30 వరకూ ఉంటుంది. సాధారణంగా ప్రభుత్వ పాలానా విధానాలను వీరే నిర్ణయిస్తారు. వీరి తర్వాతి స్థానం రాజ్య మంత్రులది. కేబినేట్ మంత్రికి అప్పగించిన మంత్రిత్వ శాఖను వీరు స్వతంత్రంగా నిర్వహించవచ్చు లేదా కేబినేట్ మంత్రికి సహాయకులుగా ఉండవచ్చు. కొన్ని మంత్రిత్వ శాఖలలో ఇద్దరు లేక ముగ్గురు రాజ్య (స్టేట్) మంత్రులు కూడా ఉండవచ్చు. ప్రత్యేక ఆహ్వానంపై వీరు కేబినేట్ సమావేశాలకు హాజరు కావచ్చు. సహాయ (డిప్యుటీ) మంత్రులు మూడో స్థాయికి చెందుతారు. స్వతంత్రంగా మంత్రిత్వ శాఖను నిర్వహించేందుకు వీరికి అధికారం లేదు. ఒక స్వతంత్ర మంత్రిత్వ శాఖలో సహాయకులుగా ఉంటూ

అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తారు.

కేంద్ర మంత్రివర్గానికి శాసనాధికారాలతో బాటు, పాలనాధికారాలు కూడా ఉన్నాయి. అంటే పార్లమెంటులో జరిగే శాసన ప్రక్రియలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదించే కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా, తాము బాధ్యత వహించే మంత్రిత్వ శాఖకు ముఖ్య కార్య నిర్వహణాధికారులుగా కూడా ఉంటారు. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన అంశమ్మ ఇది అధికార విభజన సూత్రానికి విరుద్ధం. అధికార విభజన సూత్రం ప్రకారం శాసన, కార్యనిర్వాహక, న్యాయ శాఖలు మూడూ దేనికదే ప్రత్యేక ప్రతిపత్తి కలిగిఉండాలి. అమెరికాలో అధ్యక్షునికి విశేష అధికారాలతో పాలనాధికారం ఉండగా శాసన, న్యాయ వ్యవస్థలు విడిగా ఉంటాయి. భారత దేశంలో మాత్రం, శాసన, కార్యనిర్వాహక అధికారాలు రెండూ కలిసే ఉన్నాయని చెప్పవచ్చు.

పార్లమెంటులో మెజారిటీ పక్ష నాయకుడిని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమిస్తారు. ఆయన సలహాపై మంత్రిమండలి సభ్యులనురు. వీరంతా రాష్ట్రపతి ముందు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. మంత్రులంతా ఉమ్మడిగా లోక్ సభకు జవాబుదారీగా ఉండాలి. శాసనాలు ప్రవేశ పెట్టడం, వివిధ అంశాలపై తమ మంత్రిత్వ శాఖకు చెందిన సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం మంత్రుల బాధ్యత. మంత్రుల సంఖ్య ఎంత ఉండాలనే విషయమై రాజ్యాంగంలో ఏమీ చెప్పలేదు. 2003వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన 91వ రాజ్యాంగ సవరణ ద్వారా, ప్రధాన మంత్రితో సహా మొత్తం మంత్రుల సంఖ్యను లోక్ సభ లోని మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతానికి పరిమితం చేశారు.

ప్రధాన మంత్రి: ఆచరణలో, దేశంలోనే వాస్తవంగా అత్యున్నతాధికారం చెలాయించేది ప్రధానమంత్రి మాత్రమే. మెజారిటీ సభ్యుల నాయకుడిని ప్రధానిగా ఎన్నుకుంటారు. ఏ పార్టీకీ మెజారిటీ రాని పక్షంలో, రాష్ట్రపతి దృష్టిలో లోక్ సభలో మెజారిటీ పొందగలరని భావించన వ్యక్తిని ప్రధానిగా నియమించవచ్చు. ప్రధానమంత్రికి గల అధికారాలను రాజ్యాంగంలో ప్రత్యేకంగా పొందుపరచలేదు. అయినప్పటికీ ప్రధానమంత్రి నాయకత్వం కింద ఉన్న మంత్రిమండలి సలహాపై రాష్ట్రపతి పనిచేయాలని చెప్పిన ఒక్క ముక్కతో, ప్రధానికి ఆధిక్యత లబించింది. మంత్రుల ఎంపిక ప్రధాని నిర్ణయిస్తారు. మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే అధికారం ప్రధాని చేతిలోనే ఉంటుంది.

భారత న్యాయ వ్యవస్థ

భారత న్యాయ వ్యవస్థలో స్వతంత్ర ప్రతిపత్తిగల సర్వోన్నత న్యాయస్థానం ముఖ్యమైనది. ప్రజాస్వామ్య పరిరక్షణకు, న్యాయాన్ని కాపాడేందుకూ, స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయ వ్యవస్థ కీలకమైనది. పాలకులు ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడ్డపుడు ప్రజలకు గల హక్కులను రక్షించడం, రాజ్యాంగ సమీక్ష చేయడానికి తనకు గల "న్యాయ సమీక్ష" అధికారం ద్వారా పాలకులు చెప్పే తప్పుడు భాష్యాలనుంచి రాజ్యాంగాన్ని రక్షించడం, ప్రాథమిక హక్కుల విభాగంలో వివరించిన వివిధ రిట్లను జారీ చేయడం ద్వారా హక్కులను కాపాడటం వంటివి న్యాయ వ్యవస్థ విధులు. ఇందుకోసం రాజ్యాంగం 'ఏకీకృత సమగ్ర న్యాయ వ్యవస్థ'ను ఏర్పాటు చేసింది. జాతీయ స్థాయిలో సుప్రీంకోర్టు, రాష్ట్ర స్థాయిలో హైకోర్టులను ఏర్పాటు చేశారు. రాజ్యాంగంలోని 124 నుంచి 147 వరకు ఉన్న ప్రకరణాలు సుప్రీంకోర్టు నిర్మాణాన్నీ, అధికారాలను పేర్కొన్నాయి. సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియామకం కావాలంటే ఆ వ్యక్తికి భారతీయ పౌరసత్వం ఉండాలి. వరసగా ఐదేళ్లపాటు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేకపోతే, ఒకటి, లేదా అంతకంటే ఎక్కువ హైకోర్టులలో అంతరాయం లేకుండా కనీసం పదేళ్ళపాటు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి. భారత రాష్ట్రపతి దృష్టిలో న్యాయ శాస్త్రంలో విశేష పరిజ్ఞానమున్న వ్యక్తియై వుండాలి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీతం రెండు లక్షల ఎనభై వేలు. ఇతర న్యాయమూర్తుల జీతం రెండున్నర లక్షలు. వీరి జీతాలను ప్రభుత్వ నియంత్రణ లేని 'భారత సంఘటిత నిధి' నుంచి చెల్లిస్తారు.

న్యాయ శాఖకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి, ప్రభుత్వ నియంత్రణనుంచి వేరుగా ఉంచడం ద్వారా న్యాయశాఖ నిష్పాక్షికతను కాపాడేటందుకుగానూ రాజ్యాంగంలో కొన్ని రక్షణలు కల్పించారు. రాజ్యాంగంలోని అనేక ప్రకరణలు కార్యనిర్వాహక వర్గం అదుపునుంచి న్యాయ శాఖను వేరుగా ఉంచాయి. న్యాయమూర్తులను తొలగించే విధానం చాలా క్లిష్టతరమైనది. మహాభినిష్క్రమణం అనే అభిశంసన ప్రక్రియ చాలా

కష్టతరమైనది. న్యాయమూర్తులకు మంచి జీతాలతో బాటు పదవీ విరమణ వయసు కూడా ఎక్కువ. పదవీ విరమణ వయసు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు 65 సంవత్సరాలూ, హైకోర్టు న్యాయమూర్తులకు 62 సంవత్సరాలుగా ఉంది.

సుప్రీంకోర్టుకు, రాష్ట్ర హైకోర్టులకూ రాజ్యాంగం న్యాయ సమీక్ష అధికారం కల్పించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలు, శాసనాలూ లేదా ఉత్తరువులు రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా ఉన్న పక్షంలో, వాటిని చెల్లకుండా కొట్టివేసే అధికారాన్ని 'న్యాయ సమీక్షాధికారం' అంటారు. రాజ్యాంగాన్ని వాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టు, హైకోర్టులకు మాత్రమే ఉంది. కేంద్ర, రాష్ట్రాల మధ్య వివాదాలను విచారించి, తీర్పు చెప్పడం ద్వారా సమాఖ్య వ్యవస్థను కాపాడే బాధ్యత ఈ న్యాయస్థానాలపై ఉంది.

సుప్రీంకోర్టు ప్రాథమిక విచారణా పరిధిలో ఉన్న అంశాలు: రాజ్యాంగం నిర్దేశించిన మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పరిధులలో విధులు నిర్వర్తించేట్లు పర్యవేక్షించడమ్మ భారత ప్రభుత్వానికి, ఒక రాష్ట్రానికి లేదా ఒకటికి మించిన రాష్ట్రాలకూ ఉన్న వివాదాలను పరిష్కరించడమ్మ భారత ప్రభుత్వం, ఒకటి లేదా అంతకు మించిన రాష్ట్రాలు ఒకవైపు ఒకటి లేదా అంతకు మించిన రాష్ట్రాలు ఒకవైపు ఉన్న వివాదాల పరిష్కారమ్మ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన వివాదాలు, దీని ప్రారంభ అధికార పరిధిలో ఉంటాయి. 32వ ప్రకటన ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కుల రక్షణకై హైకోర్టుతో బాటు సుప్రీంకోర్టులో కూడా నేరుగా దావా వేసే అవకాశం ఉంది కాబట్టి, ఈ అంశం కూడా ప్రారంభ అధికార పరిధిలో ఉందని కొందరి భావన.

అప్పీళ్ళ విచారణకు సుప్రీంకోర్టు చివరి సోపానం. తన కింది కోర్టుల తీర్పులపై వచ్చిన అప్పీళ్లను సుప్రీంకోర్టు విచారిస్తుంది. వీటిని సివిల్ కేసులమ్మ క్రిమినల్ కేసులమ్మ రాజ్యాంగపరమైన కేసులు అని మూడు రకాలుగా చెప్పుకోవచ్చు. కానీ, ప్రతీ అప్పీలునూ సుప్రీంకోర్టు స్వీకరించదు. హైకోర్టు "ఈ కేసు సుప్రీంకోర్టు విచారణార్హత కలిగింది" అని ధృవీకరించిన కేసులను మాత్రమే సుప్రీంకోర్టులో అనుమతిస్తారు. ఐతే, కొన్ని సందర్భాలలో హైకోర్టు అనుమతి లేకుండా కూడా సుప్రీంకోర్టు తానే అనుమతించి విచారణకు స్వీకరించవచ్చు. దీనినే "స్పెషల్ లీవ్ పిటిషన్" అంటారు. 141వ ప్రకరణం ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను దేశంలోని అన్ని న్యాయస్థానాలూ స్వీకరించాలి. 137వ ప్రకరణం ప్రకారం సుప్రీంకోర్టు తన తీర్పులను తానే పునః పరిశీలించవచ్చు. ఇటీవలికాలంలో 'జనగణమన గీతాన్ని సినిమాహాళ్ళలో

తప్పనిసరిగా ప్రదర్శించా' లంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తానే పునః సమీక్షించుకుని, దాన్ని ఐచ్ఛికం చేసింది.

హైకోర్టు

రాష్ట్ర న్యాయ వ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. సాధారణంగా ఒక్కో రాష్ట్రానికీ ఒక్కో హైకోర్టు ఉంటుంది. ఒక్కోసారి ఒకటికి మించిన రాష్ట్రాలకు కలిపి ఒకే హైకోర్టును ఏర్పాటు చేయవచ్చు. మహారాష్ట్ర, గోవాలకు ఒకే హైకోర్టు ఉంది. చండీగర్‌లోని హైకోర్టు ధర్మాసనం పంజాబ్, హర్యానాలకు వర్తిస్తుంది. (ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు ఉమ్మడిగా హైదరాబాదులోని ధర్మాసనం ప్రస్తుతం పనిచేస్తోంది.)

రాష్ట్ర హైకోర్టులలో ఒక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్రపతి నిర్ణయానుసారం ఇతర న్యాయమూర్తులూ ఉంటారు. హైకోర్టు న్యాయమూర్తికి ఉండాల్సిన అర్హతలు: భారతదేశ పౌరుడై ఉండాలి. దేశంలో ఏ న్యాయస్థానంలో అయినా పదేళ్ళపాటు న్యాయమూర్తిగా పనిచేసి ఉండటం, లేదా ఒకటి, లేదా అంతకు మించిన రాష్ట్ర హైకోర్టులలో అంతరాయం లేకుండా పదేళ్ళపాటు పని చేసి ఉండటం. వీరు 62 సంవత్సరాల వయసు నిండే వరకు పదవిలో కొనసాగుతారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీతం నెలకు రెండున్నర లక్షలుగానూ, ఇతర న్యాయమూర్తుల జీతం రెండు లక్షలుగాను ఉంది. వీరిని తొలగించేందుకు కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల విషయంలో పాటించిన పద్ధతినే అనుసరించాలి. హైకోర్టు ప్రాథమిక విచారణా పరిధిని గురించి రాజ్యాంగంలో స్పష్టత లేదు. 226వ ప్రకరణం కింద ప్రాథమిక హక్కులను కాపాడేందుకు రిట్ (వీటి గురించి ప్రాథమిక హక్కుల భాగంలో వివరించాం)లను జారీ చేయడం రాష్ట్ర హైకోర్టు ప్రధాన బాధ్యత. ఈ రిట్‌లను సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులకు భంగం కలిగినపుడు మాత్రమే జారీ చేస్తుంది కానీ హైకోర్టు ఇతర పరిస్థితుల్లో కూడా జారీ చేస్తుంది. హైకోర్టు తీర్పులు, ప్రక్రియలూ మునుముందు ఉపయోగ పడేట్లుగా బధ్రపరచడాన్ని 'కోర్టాఫ్ రికార్డు' అంటారు. వీటిని అతిక్రమించినపుడు న్యాయస్థాన ధిక్కార నేరం కింద అతిక్రమించిన వారిని శిక్షించే అవకాశముంది.

సివిల్, క్రిమినల్ కేసుల అప్పీళ్లను హైకోర్టు విచారిస్తుంది. దిగువ కోర్టులు విధించిన మరణ శిక్షను హైకోర్టు ధృవీకరించాలి. శాసన సభ చట్టాలు, కార్య నిర్వాహక వర్గ చర్యలు, ఆదేశాలు, రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే వాటిని కొట్టివేసే అధికారం

హైకోర్టుకు ఉంది. దీనినే 'న్యాయ సమీక్షాధికారం' అంటారు. తన పరిధిలో పనిచేసే న్యాయస్థానాలపై, ట్రైబ్యునళ్ళపై హైకోర్టు నియంత్రణాధికారం కలిగి ఉంటుంది.

కోలీజియం:

న్యాయ వ్యవస్థలో ఇటీవలి వివాదాలు: న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల మధ్యనా, న్యాయ వ్యవస్థలో అంతర్గతంగానూ, ఇటీవల కొన్ని వివాదాలు చోటు చేసుకొన్నాయి. అవేంటో చూద్దాం. గతంలో రాష్ట్రపతి (నేపథ్యంలో కేంద్రం) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, సీనియర్ న్యాయమూర్తులనూ సంప్రదించి సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను ఎంపిక చేసేవారు. న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి పేరిట 1998 సంవత్సరం నుంచి సుప్రీంకోర్టు తనంత తాను 'కోలీజియం' వ్యవస్థను ఏర్పరచుకుంది. దీని ప్రకారం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మరి నలుగురు సీనియర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, సంబంధిత హైకోర్టుకు సంబంధించిన ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులు సభ్యులుగా ఉండే (కార్య నిర్వాహక వర్గ ప్రవేయం లేకుండా) కోలీజియాన్ని ఏర్పాటు చేసుకుని, దానిద్వారా న్యాయమూర్తులను నియమిస్తున్నారు. ఐతే, కోలీజియం వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత, లోపించాయని భావించిన కేంద్రం 2014 సంవత్సరంలో 99వ రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయమూర్తుల ఎంపికకు సంబంధించి "జాతీయ న్యాయమూర్తుల ఎన్నిక కమిషన్" పేరిట మరో కొత్త వ్యవస్థను రూపొందించింది. దీని ప్రకారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ఇద్దరు సీనియర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర న్యాయశాఖ మంత్రి, ప్రధానమంత్రి, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉండే కమిటీ న్యాయమూర్తుల నియామకానికి ఎంపిక చేస్తుంది. 'ఇది న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరం' అంటూ తనకు గల రాజ్యాంగ సమీక్షాధికారాన్ని ఉపయోగించుకుని సుప్రీంకోర్టు ఈ సవరణను కొట్టివేయడంతో, కోలీజియం వ్యవస్థ యథాతథంగా కొనసాగుతూ ఉంది. ఈ విషయానికి సంబంధించి, ఇటీవలనే మరో వివాదం చోటు చేసుకుంది. జనవరి 2018న, హైకోర్టు జడ్జిగా పని చేయకుండా నేరుగా సుప్రీంకోర్టుకు న్యాయమూర్తిగా కోలీజియం ఎంపిక చేసిన మొట్టమొదటి మహిళ ఇందిరా మల్హోత్రా తోబాటుగా జస్టిస్ కే.ఎం. జోసఫ్‌ల నియామకాన్ని కేంద్రం తిప్పి పంపింది. ఇందులో, జస్టిస్ జోసెఫ్ ఉత్తరాఖండ్‌లో రాష్ట్రపతి పాలన చెల్లదంటూ,కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన విషయం గమనార్హం. ఐతే, వీరి ఎంపికను కోలీజియం అదే విధంగా పంపితే,

రెండోసారి తిరస్కరించే అధికారం కేంద్రానికి లేదు. ఏదేమయినా, అనేకమంది న్యాయమూర్తులు తమ పదవీ విరమణ తరువాత రాష్ట్ర గవర్నర్లుగానో, లేదా అనేక జాతీయ కమిషన్ల/ కమిటీల అధ్యక్షులుగానో నియామకం అవడం చూస్తుంటే ఈ అవకాశాలు అంది పుచ్చుకోడానికి కొందరు న్యాయమూర్తులు కేంద్రానికి అనుకూలంగా వర్తించే అవకాశాన్ని కాదనలేం. ఇటీవల జస్టిస్ చలమేశ్వర్ ప్రకటించినట్లుగా "పదవీ విరమణ తర్వాత ఏ పదవీ చేపట్ట"నని వారంతట వారే ప్రమాణం చేయాల్సి లేదా రాజ్యాంగపరమైన నిషేధమైనా విధించాలి.

ఇక ఇటీవల (2018)జనవరిలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ఇంట్లో మరో ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులతో కలిసి, కోర్టు అంతర్గత విషయాలను ప్రజలముందు పెడుతూ నిర్వహించిన సమావేశం ప్రకంపనలు సృష్టించింది. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసు విచారించిన జస్టిస్ లోయా అనుమానాస్పద మృతి గురించి, ప్రధాన న్యాయమూర్తి కేసుల కేటాయింపులో లోపాల్ని గురించి అనుమానం వ్యక్తం చేస్తూ, ప్రజలముందుకు విషయాలను తెస్తున్నామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వివాదం సద్దుమణిగినా, రాజ్యాంగబద్ధ న్యాయ వ్యవస్థపై భవిష్యత్తులో తీవ్ర ప్రభావం చూపేందుకు ఉన్న అవకాశాలను తీసివేయలేం. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే, ఇటువంటి సమయంలో జోక్యం చేసుకోవలసిన కేంద్రం మిన్నకుండటం.

రాష్ట్ర గవర్నరు - కార్యనిర్వాహక వర్గం

153వ ప్రకరణం ప్రకారం ప్రతీ రాష్ట్రానికీ ఒక గవర్నర్ ఉంటారు. రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర గవర్నర్ కార్యనిర్వాహక వర్గపు అధిపతి. 1956లో జరిగిన 7వ రాజ్యాంగ సవరణ ప్రకారం రెండు రాష్ట్రాలకు ఒకే గవర్నర్ను కూడా నియమించవచ్చు. గవర్నర్ను రాష్ట్రపతి నియమిస్తారనీ, రాష్ట్రపతి సంతృప్తి చెందినంత కాలం పదవిలో ఉంటాడనీ రాజ్యాంగంలో పేర్కొన్నారు. సాధారణంగా గవర్నర్ పదవీకాలం ఐదేళ్ళుగా చెప్పుకోవచ్చు. అయితే, పదవీకాలంలో ఉండగా రాష్ట్రపతి గవర్నర్ను పదవినుంచి తొలగించవచ్చు లేదా వేరే రాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేయవచ్చు. రాజీనామా చేసేట్లయితే తన రాజీనామాను గవర్నర్ రాష్ట్రపతికి సమర్పించాలి.

గవర్నరుగా నియామకం అయ్యే వ్యక్తి భారతీయ పౌరుడై ఉండాలి. లాభసాటి పదవిలో ఉండకూడదు. ఫిబ్రవరి 2017న పార్లమెంటు ఆమోదించిన ప్రకారం ప్రస్తుతం గవర్నర్ జీతం మూడున్నర లక్షల రూపాయలు. అంతేకాక, రాజ్ భవన్ అనే ఉచిత

అధికార నివాసం, ఇతర భత్యాలు ఉంటాయి. తన పదవీకాలంలో జీతభత్యాలు తగ్గించకూడదు. ఈయన ముఖ్యమంత్రి నాయకత్వంలోని మంత్రివర్గ సలహా ప్రకారం నడుచుకోవలసి ఉంటుంది.

రాష్ట్రపతికి మల్లే గవర్నర్ కూడా నామమాత్రపు అధినేతే అయినా, గవర్నర్‌కు కొన్ని విచక్షణాధికారాలు ఉన్నాయి. ముఖ్య మంత్రిని, ఆయన సలహాపై ఇతర మంత్రులనూ నియమించి, వారిచేత ప్రమాణ స్వీకారం చేయించడం, అడ్వకేట్ జనరల్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకం, అధికార భాషా సంఘం, అల్ప సంఖ్యాక వర్గాల సంఘం, మహిళా కమిషన్, తదితర అధ్యక్షులు, సభ్యుల నియామకర్మ్మ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకం వంటి కార్య నిర్వహణాధికారాలు ఉన్నాయి.

రాష్ట్ర శాసన సభను సమావేశ పరచడం, వాయిదా వేయడం, విధాన సభ రద్దు, విధాన సభలో ప్రసంగించడం, సందేశాలు పంపడం, విధానపరిషత్తులో ఒక ఆంగ్లో ఇండియన్ సభ్యుడిని(రాలు) నియమించడం, శాసన సభ సమావేశంలో లేనపుడు ఆర్డినెన్సులు జారీ చేయడం, శాసన సభ ఆమోదించిన బిల్లుపై సంతకం చేయడం, లేదా వీటో చేయడం వంటి శాసన సంబంధమైన అధికారాలున్నాయి. గవర్నర్ ముందస్తు అనుమతితోనే ఆర్థిక బిల్లును శాసన సభలో ప్రవేశ పెట్టాలి.

తన పాలనా ప్రాంతంలోని న్యాయస్థానాలు విధించిన శిక్షను గవర్నర్ తగ్గించవచ్చుర్మ మరణ శిక్షను రద్దు చేయవచ్చు, తగ్గించవచ్చు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల నియామకంలో రాష్ట్రపతి గవర్నర్‌ను సంప్రదించవచ్చు. రాష్ట్రంలో కింది న్యాయస్థానాల సిబ్బందిని నియమిస్తారు. ఐతే, ఈ నియామకాలకు సంబంధించి హైకోర్టు సూచనలను పాటించాలి. వీటిని న్యాయాధికారాలుగా చెప్పుకోవచ్చు. రాష్ట్ర చట్టం ఏదయినా కేంద్ర ప్రభుత్వ విధానాలకు భిన్నంగా ఉన్నట్లు భావిస్తే, ఆ చట్టంపై సంతకం చేయకుండా, రాష్ట్రపతి పరిశీలనకు పంపవచ్చు. కొన్ని ముఖ్యమైన ఆర్డినెన్సులను జారీ చేయడానికి రాష్ట్రపతి సూచనలను పాటించాలి. ముఖ్యమంత్రి సూచనపై గానీ, స్వయంగా గానీ రాష్ట్ర శాసన మండలిని రద్దుచేయవచ్చు. మాజీ ముఖ్యమంత్రులపై గల నేరారోపణలపై చట్టపరమైన చర్యలకు ఆదేశాలు ఇవ్వవచ్చు. మరీ ముఖ్యంగా, రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రం పని చేయడంలో విఫలమైందని భావిస్తే, అక్కడ ప్రభుత్వాన్ని రద్దు చేసి, రాష్ట్రపతి పాలన విధించమని కోరుతూ రాష్ట్రపతికి నివేదిక పంపవచ్చు. ఈ విషయంలో గవర్నరుకు పూర్తి విచక్షణాధికారం ఉంది.

ఆచరణలో గవర్నర్ పదవి విమర్శలకు గురి అయినంతగా మరే రాజ్యాంగ పదవీ విమర్శలకు గురి కాలేదు. రాష్ట్రపతిలా అన్నిటా మంత్రివర్గ సలహాను పాటించడం కాకుండా, గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ రాజకీయ అవసరాలకు తగినట్లుగా నడుచుకోవడం, చాలా సార్లు చాలా రాష్ట్రాల్లో అక్రమంగా అసెంబ్లీని రద్దు చేసి, అత్యవసర పరిస్థితి విధించడం వంటివి జరిగినట్లు విమర్శకు గురయింది. కేంద్ర ప్రభుత్వంలోని పాలక పార్టీ తన పార్టీ వారిని గవర్నర్లుగా నియమించుకొని, వారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నియంత్రించే అంశం కూడా వివాదాస్పదమైంది. ఈ సందర్భంగా ఉమ్మడి అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు గవర్నర్ వ్యవస్థ రద్దుకై డిమాండ్ చేసిన అంశాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి.

1987లో కేంద్ర రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేసిన జస్టిస్ సర్కారియా కమిషన్ 'గవర్నర్ పదవికి అత్యున్నత వ్యక్తిత్వమున్న వివాదాలు లేని వ్యక్తినే నియమించాలనీ, గవర్నర్ను నియమించేముందు సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించాలనీ, మంత్రివర్గ మెజారిటీ నిర్ణయం శాసన సభలోనే జరగాలనీ, ఏ రకంగానూ ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం లేనప్పుడు మాత్రమే రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయాలనీ' సూచించింది.

భారత ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ వెంకటా చలమయ్య అధ్యక్షతన "రాజ్యాంగం పనితీరుపై ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్" కూడా గవర్నర్‌కు సంబంధించిన అంశాలపై కొన్ని సూచనలు చేశింది. అవి: "గవర్నర్లు తరచుగా కేంద్రానికి నివేదికలు పంపే పద్ధతి మంచిది కాదు. గవర్నర్ల నియామకం పారదర్శకంగా ఉండాలి. ప్రధాని, కేంద్ర హోం మంత్రి, లోక్ సభ స్పీకర్, గవర్నర్ల వంటి వారితో ఒక కమిటీ వేసి, వారి ద్వారా గవర్నర్ పదవులకు ఎంపిక చేయాలి. గవర్నర్‌ను నియమించేటప్పుడు సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించాలి." ప్రభుత్వం తను నియమించిన కమిటీ/ కమిషన్ నివేదికలలోని సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా వీటిని ఇంతవరకూ అమలు చేయకపోవడం శోచనీయం.

రాష్ట్ర శాసనసభ

గవర్నరు, రాష్ట్ర అసెంబ్లీ, శాసన మండలి (శాసనమండలి ఉన్నపక్షంలో) కలిసి రాష్ట్ర శాసనసభ అంటారు. ప్రస్తుతం దేశంలోని ఆరు రాష్ట్రాలలో మాత్రమే శాసన మండలి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న

సమయంలో 1985 సంవత్సరంలో శాసన మండలిని రద్దుచేశారు. కొన్నేళ్ళ తరువాత 2006లో దీనిని తిరిగి పునరుద్ధరించారు. దీన్ని రాష్ట్ర ఎగువ సభ అంటారు. రాష్ట్ర విధాన సభ మొత్తం సభ్యుల సంఖ్యలో శాసన మండలి సభ్యుల సంఖ్య మూడవ వంతుకు మించకూడదు. ఐతే కనీసం నలభై మంది సభ్యులు ఉండాలి. 173వ ప్రకరణం ప్రకారం 30 సంవత్సరాల వయసు నిండిన వారు శాసన మండలి సభ్యత్వానికి అర్హులు. ఈ శాసన మండలికి మూడోవంతు సభ్యులను రాష్ట్రంలోని స్థానిక ప్రభుత్వ సంస్థలైన మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పోరేషన్లు, జిల్లా పరిషత్ వంటి వాటి సభ్యులతో కూడిన ఎన్నికల గణం ఎన్నుకొంటుంది. మొత్తం సభ్యుల సంఖ్యలో పన్నెండవవంతు మందిని రాష్ట్రంలో కనీసం మూడేళ్ళపాటుగా నివాసముంటున్న పట్టభద్రుల్ళు మొత్తం సభ్యుల సంఖ్యలో పన్నెండవవంతు మందిని ఉపాధ్యాయులు, మొత్తం సభ్యుల సంఖ్యలో మూడవవంతు మందిని శాసన సభ సభ్యులూ ఎన్నుకుంటారు. మిగిలిన సభ్యులను వివిధ రంగాలలో నిష్ణాతులైనవారిని రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు. ఇది కేంద్రంలోని రాజ్య సభకు మాదిరిగానే శాశ్వత సభ. ఈ సభలో కూడా ప్రతీ రెండేళ్ళకూ మూడోవంతు సభ్యులు పదవీకాలం పూర్తి చేస్తే వారి స్థానంలో కొత్తవారిని ఎన్నుకుంటారు. వీరి సాధారణ పదవీకాలం ఆరేళ్ళు.

రాష్ట్ర శాసన సభకు ఎన్నికయేందుకు కూడా విధానమండలి సభ్యులకు అవసరమైన అర్హతలే ఉంటాయి. విధాన మండలికి కనీస వయస్సు 30 సంవతసరాలు కాగా శాసనసభ సభ్యత్వానికి కనీస వయస్సు 25 సంవత్సరాలుగా నిర్ణయించారు. శాసనసభకు గానీ, విధాన పరిషత్తుకు గానీ, విధానమండలికి గానీ పోటీ చేసేందుకు కొన్ని అనర్హతలను నిర్ణయించారు. చట్ట ప్రకారం ఏదయినా లాభసాటి పదవిలో ఉండటం, మానసిక ఆరోగ్యం బాగాలేకపోవడం, దివాలా తీయటం, భారతీయ పౌరసత్వం లేకపోవడం, ఏ పార్లమెంటు చట్టం ద్వారానయినా అనర్హతకు గురికావడం, 192 ప్రకరణం కింద పదవ షెడ్యూల్ ప్రకారం అనర్హత పొందిన వ్యక్తులు వంటివారు శాసన మండలికి గానీ శాసన సభకు గానీ పోటీ చేసేందుకు వీలు లేదు.

రాజ్యాంగ నిబంధనలను అనుసరించి, రాష్ట్ర జాబితాలోని అంశాలు, ఉమ్మడి జాబితాలోని అంశాలపై రాష్ట్ర శాసన సభ చట్టాలు చేస్తుంది. పన్నులు విధించడం లేదా రద్దు చేయడం, రాష్ట్ర మంత్రిమండలిపై ఆజమాయిషీ నిర్వర్తించడం, వివిధ ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నల ద్వారా సమాచారాన్ని రాబట్టి, కార్యవర్గానికి దిశానిర్దేశం చేయడం, ధృఢ రాజ్యాంగ సవరణ ప్రక్రియలో పాల్గొనడం, రాష్ట్రపతి ఎన్నికలలో పాల్గొనడం, రాష్ట్ర బడ్జెట్ ప్రక్రియలో పాల్గొనడం వంటి కార్యక్రమాల్లో రాష్ట్ర శాసన

సభ పాల్గొంటుంది.

కేంద్ర లోక్ సభకు మాదిరిగానే ఇక్కడా ప్రజలచేత నేరుగా ఎన్నికైన శాసన సభకు శాసనమండలికంటే అధిక ప్రాధాన్యత ఉంది. రాష్ట్ర బడ్జెట్‌తో సహా ఆర్థిక బిల్లులు ఆమోదించే అధికారం దీనిదే. ఇక్కడ ఆమోదించిన ఆర్థిక బిల్లును 14 రోజులలోగా ఆమోదంతో కానీ, సూచనలతోకానీ, శాసన సభకు తిప్పి పంపవచ్చు. రెండవసారి అందిన బిల్లును శాసనమండలి తప్పనిసరిగా ఆమోదించాల్సి వుంటుంది.

రాష్ట్ర మంత్రివర్గం – ముఖ్యమంత్రి

భారత దేశ పార్లమెంటరీ రాజ్యాంగ పద్ధతిలో రాష్ట్ర స్థాయిలో ప్రధాన విధాన నిర్ణయాలు, చట్టాలూ చేసి, వాటి అమలుకు బాధ్యత వహించేది ముఖ్యమంత్రి నాయకత్వంలోగల రాష్ట్ర మంత్రిమండలి. రాజ్యాంగంలోని 163(1)ప్రకరణం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర మంత్రిమండలి ఉంటుంది. 164(1) ప్రకారం అధిక సంఖ్యలో అసెంబ్లీ సభ్యులు ఆమోదించిన వ్యక్తిని ముఖ్యమంత్రిగాను, ఆయన సలహాపై ఇతర మంత్రులనూ గవర్నర్ నియమిస్తారు. ముఖ్య మంత్రి సూచనల ప్రకారం మంత్రులను కూడా గవర్నర్ నియమిస్తారు. కేంద్ర ప్రభుత్వంలో మాదిరిగానే రాష్ట్రంలో కూడా కేబినెట్మ్ స్టేట్మ్ డిప్యూటీ అనే మూడు స్థాయిల మంత్రులు ఉంటారు. మంత్రుల జీతభత్యాలు రాష్ట్ర శాసన సభ నిర్ణయించిన ప్రకారం ఉంటాయి. మంత్రులుగా నియామకం అయేందుకు శాసన సభ సభ్యత్వం అవసరం లేదుకానీ, శాసన సభ్యులు కావడానికి నిర్దేశించిన అర్హతలు కలిగి ఉండాలి. ఐతే, సదరు వ్యక్తి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల కాలంలోగా ఎదో ఒక సభలో సభ్యత్వం పొందకపోతే మంత్రి పదవిని కోల్పోవలసి వస్తుంది.

రాజ్యాంగంలోని 164(1) ప్రకరణం ప్రకారం, రాష్ట్ర మంత్రి 'గవర్నర్' తృప్తి మేరకు అధికారంలో ఉంటాడు. రాష్ట్ర విధాన సభకు మంత్రి మండలి సమిష్టిగా బాధ్యత వహించాలి. అంటే, ఏదయినా బిల్లు వీగిపోయినట్లయితే, మంత్రివర్గం రాజీనామా చేయాలి. అంతేకాకుండా, ఏ ఒక్క మంత్రి ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం నెగ్గినా మొత్తం మంత్రివర్గం రాజీనామా చేయాలి. మంత్రి మండలికి నాయకత్వం వహించే ముఖ్యమంత్రి రాజీనామా చేసినా, చనిపోయినా కూడా మంత్రివర్గం రద్దవుతుంది.

మంత్రిమండలి విధులు, అధికారాలకు సంబంధించి రాజ్యాంగం ప్రత్యేకంగా ఏమీ చెప్పలేదు. 163(1) ప్రకరణంలో, ''గవర్నర్ కు విధినిర్వహణలో సలహాలు

ఇవ్వడానికీ, సహాయపడటానికి మంత్రి మండలి ఉంటుంది" అని ఉంది. గవర్నరు నామమాత్రం కాగా, వాస్తవ కార్యనిర్వహణాధికారం అంతా ముఖ్యమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి చేతిలో ఉంటుంది. కేంద్రంలో మాదిరిగా ఇక్కడ కూడా మంత్రులకు శాశనసభలో వివిధరకాల ప్రణాళికలతో సహా, శాసనాలు ప్రవేశపెట్టి ఆమోదించడం నుంచీ తాము ప్రాతినిధ్యంవహించే మంత్రిత్వశాఖకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా వాటి అమలుకు బాధ్యత వహించడం కూడా ఉంటుంది. అంటే, కేంద్రమంత్రి వర్గ తరహాలో ఇక్కడ కూడా శాసన, కార్యనిర్వహణాధికారాలు కేంద్రీకృతమైనట్లు భావించవచ్చు.

కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

సమాఖ్య రాజ్యాంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పనిచేస్తున్నప్పుడు, వాటి మధ్యన అధికారాలు, విధులూ ఏ రకంగా ఏర్పాటై ఉన్నాయనే విషయం చాలా ముఖ్యమైనది. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణాతో సహా దేశంలో ప్రస్తుతం 29 రాష్ట్రాలు ఉన్నాయి. రాజ్యాంగపు 11,12 భాగాలలోని 245 నుంచీ 300 వరకూగల ప్రకరణాలు కేంద్ర రాష్ట్ర సంబంధాలను గురించి తెలుపుతున్నాయి. వాటిని మూడు రకాలుగా విభజించారు. అవి:

1. శాసన సంబంధమైనవి: 245 నుంచీ 255 వరకూగల 11 ప్రకరణాలలో శాసన సంబంధమైన అంశాలు పేర్కొని వాటిని, కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా అనే మూడు భాగాలుగా విభజించారు. అందులో దేశం మొత్తానికీ వర్తించే అంశాలపైనా, లేదా ఏప్రాంతాని(ల) కైనా వర్తించే అంశాలపైనా కేంద్రానికి అధికారమిచ్చారు. దేశరక్షణ, సాయుధ దళాలు, విదేశీ వ్యవహారాలు, తంతితపాలా, రైల్వే, ధనం ముద్రించడం, విమాన నౌకా రవాణా వంటి 99 అంశాలు కేంద్ర జాబితాలో ఉన్నాయి.

రాష్ట్ర జాబితాలో ప్రస్తుతం 61అంశాలు ఉన్నాయి. శాంతి బధ్రతలు, పోలీసు, జైళ్ళు, స్థానిక స్వపరిపాలన, ప్రజారోగ్యం, వ్యవసాయం, భూమి శిస్తు వంటి అంశాలను ఇందులో చేర్చారు. ఉమ్మడి జాబితాలో 52 అంశాలను పొందుపరిచారు. వివాహం, దేవదాయ ధర్మదాయ సంస్థలు, వివాహం, విడాకులు, అడవులు, విద్య, వార్తా పత్రికలు, టీవీ ఛానళ్ళు, తదితర అంశాలున్నాయి. ఈ ఉమ్మడి జాబితాలోని అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ చట్టాలు చేయవచ్చు. ఐతే, ఏ అంశంపైనయినా కేంద్రం చట్టం చేస్తే ఆ మేరకు రాష్ట్రచట్టం రద్దయి, కేంద్ర చట్టమే అమలులో ఉంటుంది. ఇక ఈ మూడు జాబితాల్లో లేని అంశాలను 'అవశిష్టాధికారాలు' అంటారు. వీటిపై శాసనాలు చేసే అధికారం పార్లమెంటుకే ఉంది. 356వ ప్రకరణం ప్రకారం, రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు, కొన్ని ప్రత్యేక సందర్భాలలోనూ రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టాలు చేయడానికి

పార్లమెంటుకు హక్కు ఉంది.

రాజ్యంగ లోని 256 నుంచీ 263 వరకూగల ప్రకరణాలలో పాలనాపరమైన సంబంధాలను గురించి వివరించారు. వాటిప్రకార్మ కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా రాష్ట్రాలు తమ కార్యనిర్వహణాధికారం నిర్వర్తించడానికి వీలు లేదు. కేంద్ర అధికార నిర్వర్తనకు అడ్డుగా భావించిన ఏ అంశంపై అయినా పార్లమెంటు శాసనం చేయవచ్చు. షెడ్యూలు కులాలు, తెగలు, తదితర అంశాలకు సంబంధించి రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం కోరినపుడు శాంతి బధ్రతల సమస్య, విపత్తుల వంటి సమయాల్లో అవసరమైన సైనిక బలగాన్ని పంపి రాష్ట్రాన్ని ఆదుకోవలసిన బాధ్యత కేంద్రంపై ఉంది. నదీజలాల వినియోగానికి సంబంధించి, కేంద్రానికీ - రాష్ట్రానికి మధ్యగానీ, రాష్ట్రానికీ, రాష్ట్రానికీ మధ్యగానీ వివాదాలు ఉన్నప్పుడు అవసరమైన చట్టాలు చేయడం, అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేసే అధికారం కేంద్రానికి ఉంది. కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో భాగంగా 356వ ప్రకరణం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసే అధికారం కేంద్రానికి ఉంది.

ముఖ్యమైన 12 రకాల అంశాలపై పన్నులు విధించాడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వానికి 19 రకాల పన్నులకు అవకాశం ఉంది. స్టాంపు డ్యూటీ వంటి కొన్ని పన్నులను కేంద్రం విధించినా వాటిని వసూలు చేసుకుని వాడుకోవడానికి రాష్టాలకు అధికారముంది. రైల్వే చార్జీలద్వారా వచ్చే ఆదాయం కేంద్ర ఖజానాలోకి జమ అయిన తర్వాత కొంతభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీ చేస్తారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి కేంద్రం నియమించే ఆర్థిక సంఘం రాష్ట్రాలకు నిధుల పంపిణీ విషయమై సూచిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ పద్దులపై కంట్రోలర్ %ఇ% ఆడిటర్ జనరల్ ద్వారా కేంద్రం పర్యవేక్షణ జరుపుతుంది. ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రాల ఆర్థిక వ్యవహారాలపై కేంద్రం నియంత్రణాధికారం చెలాయిస్తుంది. కేంద్ర ప్రభుత్వ సమ్మతి లేనిదే రాష్ట్రాలు విదేశాలనుంచీ ఎటువంటి అప్పులూ స్వీకరించకూడదు.

కేంద్ర రాష్ట్ర సంబంధాలలో వివాదాస్పదమైన అంశాలు అనేకం ఉన్నాయి. నచ్చని రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేసి, రాష్ట్రపతి పాలన విధించడంతోసహా , కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా గవర్నర్లు పక్షపాత ధోరణితో వ్యవహరించడం, రాష్ట్రాల్లో కేంద్ర పోలీసు బలగాలను ఉంచడం, అఖిల భారత సర్వీసు అధికారుల ద్వారా రాష్ట్ర పాలనపై ప్రభావం చూపడం, రాజకీయ ప్రయోజనాలకోసం రాష్ట్రాలలో ఎన్నికలు వాయిదా వేయడం వంటివి విమర్శకు గురి అయ్యాయి. కేంద్ర రాష్ట్ర సంబంధాలపై

తీసుకోవాల్సిన చర్యలను గురించి గతంలో ఎంపి సేతల్వాడ్ అధ్యక్షతన పాలనా సంస్కరణల సంఘం, తమిళనాడు ప్రభుత్వం నియమించిన రాజమన్నార్ సంఘం, 1973లో అకాలీ దళ్ ఆనందపూర్ సాహిబ్ తీర్మానం, సర్కారియా కమిటీ వంటివి అనేక సూచనలు చేశాయి. 1988 జనవరిలో ఇచ్చిన నివేదికలో సర్కారియా కమిటీ వారు అనేక సంస్కరణలను సూచించారు.

స్థానిక స్వపరిపాలనా సంస్థలు

పాలనలో మెరుగైన ప్రజా భాగస్వామ్యం కావాలంటే, అధికార వికేంద్రీకరణ జరగాలి. అధికార వికేంద్రీకరణ ఎంత ఉన్నత స్థాయిలో ఉంటే, ప్రజాస్వామ్యం కూడా అంతే ఉన్నత స్థాయిలో ఉన్నట్లు చెప్పుకోవచ్చు. చాలా పురాతన కాలంనుంచే ఇక్కడ గ్రామాల్లో ఏదో ఒక రూపంలో స్థానిక పాలన నడుస్తోందనే విషయానికి ఆధారాలు ఉన్నాయి. కౌటిల్యుని అర్థ శాస్త్రంలో 'గ్రామణి', 'దశగ్రామణి' లాంటి పదాలు కనబడతాయి. కారల్ మార్క్స్ కూడా భారత దేశంలో "స్వయం సంపూర్ణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ" (దానిలోని లొసుగులు ఆయనకు తెలియవు) ఉన్నట్లు రాశాడు. రాజ్యాంగంలోని 40వ ప్రకరణం, 243 ప్రకరణాలు స్థానిక సంస్థలను గురించి ప్రస్తావించాయి. రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ హోదా కల్పించారు. 1993లో జరిగిన 73వ సవరణ ప్రకారం, కొత్తగా 11వ షెడ్యూల్‌ను చేర్చి, పంచాయితీరాజ్ వ్యవస్థలో, వాటి బాధ్యతలు, విధులు, ఎన్నికలకు సంబంధించిన వివరాలన్నీ పొందు పరిచారు. 1994లో జరిగిన 74వ సవరణ ప్రకారం, కొత్తగా 12వ షెడ్యూల్ చేర్చి, పట్టణ స్థానిక ప్రభుత్వాలకు సంబంధించిన వివరాలు పొందుపరిచారు. స్థానిక సంస్థల విషయమై సూచనల కోసం నియమించిన బల్వంతరాయ్ మెహతా కమిటీ నివేదికను అనుసరించి తొలిగా 1959 నవంబర్ ఒకటో తేదీ నుంచీ ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ మూడు అంచెలలో జిల్లా పరిషత్ పైస్థానంలో ఉంది. 1993లో జరిగిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం మండల స్థాయిలో మండల పరిషత్తు ఏర్పాటుకై సూచించింది.

జిల్లాపరిషత్తు:

ప్రతీ జిల్లా పరిషత్తులో ఆరు ముఖ్య భాగాలు ఉంటాయి. అవి: 1. జిల్లా పరిషత్తు, 2. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు, 3. జిల్లా మహాసభ, 4. ముఖ్య కార్యనిర్వహణాధికారి, 5. స్థాయీ సంఘాలు, 6. జిల్లా కలెక్టర్ .

1.జిల్లా పరిషత్తు:- జిల్లా పరిషత్తులో సభ్యులు మూడు రకాలుగా ఉంటారు: 1. ఎన్నికైన సభ్యులు, 2. పదవీరీత్యా సభ్యులు, 3. కో-ఆప్షన్ ద్వారా వచ్చిన సభ్యులు. మొదటి రకం సభ్యులను, రాష్ట ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి రహస్య ఓటింగు ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి.ఈ ఎన్నికలకు మొత్తం సీట్లలో 34శాతం బీసీలకు, మూడింట ఒకవంతు సీట్లను షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికీ కేటాయించారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం, అన్ని విభాగాలలోనూ వారికి కేటాయించిన స్థానాలలో మూడవ వంతు స్థానాల్ని మహిళలకు కేటాయించారు. వీరుకాకుండా, జిల్లాలోని శాసన సభ్యులు, లోక్ సభ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన రాజ్యసభ సభ్యులు, జిల్లా పరిషత్తు సభ్యులు ఎన్నుకున్న ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులూ ఉంటారు. పైసభ్యులే కాకుండా పదవీరీత్యా కొందరు శాశ్వత సభ్యులు కూడా జిల్లా పరిషత్తు సమావేశాల్లో పాల్గొంటారు. వారు:1.జిల్లా కలెక్టరు, 2. జిల్లా కేం ద్ర సహకార బ్యాంకు చైర్మన్, 3. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్, 4. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, 5. జిల్లాలోని మండల పరిషత్తు అధ్యక్షులు. ఈ ఐదు రకాల శాశ్వత సభ్యులకు సమావేశాలలో పాల్గొనడం తప్ప తీర్మానాలపై ఓటు వేసే హక్కు లేదు.

జిల్లా పరిషత్తులో ఏడు స్థాయీసంఘాలు ఉంటాయి. అవి: 1.ప్రణాళిక, ఆర్థిక స్థాయీసంఘం, 2.గ్రామీణాభివృద్ధి స్థాయీసంఘం, 3.వ్యవసాయ అంశాలకు సంబంధించిన స్థాయీసంఘం, 4.విద్య, వైద్యానికి సంబంధించిన స్థాయీసంఘం, 5.మహిళా స్థాయీ సంఘం, 6.సాంఘిక సంక్షేమ స్థాయీసంఘం, 7.పన్నులకు సంబంధించిన స్థాయీసంఘం.

ప్రతీ జిల్లా పరిషత్తుకూ కొన్ని పరిమితులకు లోబడి, ఆస్తులు సంపాదించుకొనేందుకు, నిర్దేశించిన విధంగా ఖర్చు పెట్టడానికీ అధికారముంది. జిల్లా పరిషత్తుకు తొమ్మిది రకాల ఆదాయ మార్గాలున్నాయి. అవి: 1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులు, 2. గ్రామీణ, సూక్ష్మ, కుటీర పరిశ్రమల అభివృద్ధికి జాతీయ స్థాయి సంస్థలనుంచి అందే నిధులు, 3. రాష్ట్ర ప్రభుత్వ పన్నుల్లో భాగం, భూమిశిస్తు, స్థానిక పన్నుల్లో భాగం, 4. జిల్లా పరిషత్తు స్వయంగా విధించే పన్నులు, ఫీజులద్వారా వచ్చే ఆదాయం వంటివి ఉంటాయి. మండల పరిషత్తుకు చెందిన వార్షిక బడ్జెట్‌ను ఆమోదించడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన నిధులను మండల పరిషత్తుల మధ్య పంపిణీ చేయడం, ప్రభుత్వం అందించే వివిధ అభివృద్ధి

పథకాల అమలులో మండల పరిషత్తులు, గ్రామ పంచాయితీలకు మధ్యన సమన్వయం సాధించడం, జిల్లా పరిషత్ సిబ్బంది విధుల నిర్వర్తనపై పర్యవేక్షణ, ప్రాథమికోన్నత విద్య, వృత్తి విద్యాలయాల నిర్వహణ వంటి అనేక కార్యక్రమ నిర్వర్తనల ద్వారా జిల్లాలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పాటుబడాలి.

మండల పరిషత్తులు

1994లో జరిగిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం మండల పరిషత్తును గురించి కూడా వివరిస్తుంది. మండల పరిషత్తులో సభ్యులు ఈ విధంగా ఉంటారు: 1. మండలం లోని ప్రాదేశిక నియోజక వర్గాలనుంచి ప్రజలు ఎన్నుకున్న సభ్యులు (ఏమ్పీటీసీలు) 2.ఆ మండలానికి చెందిన శాసన సభ్యులు, 3.ఆ మండల ప్రాంత పరిధిలో ఓటర్లుగా నమోదయిన రాష్ట్ర విధానమండలి సభ్యులు, ఏమ్పీటీసీలు, కోఆప్ట్ చేసుకున్న మైనార్టీల సభ్యులు. మండల పరిషత్తులకు ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. మండల పరిధిలోని గ్రామ పంచాయితీల సభ్యులు శాశ్వత ఆహ్వానితులు. మండల పరిషత్తు కార్యకలాపాలు నిర్వర్తించడానికి ఒక మండలాభివృద్ధి అధికారి (ఎంపిడివో) ఉంటారు.

పూర్వ కాలంలో పంచాయితీ సమితులు నిర్వర్తించిన కార్యకలాపాలనే మండల పరిషత్తు నిర్వహిస్తుంది. మండల పరిషత్తుకు వివిధ రకాలుగా నిధులు అందుతాయి. వివిధ పథకాల నిర్వర్తన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులు, సామాజికాభివృద్ధి పథకాల నిర్వహణకోసం అందే నిధులు, గ్రామ పంచాయితీలపై విధింపుల వసూళ్ళు, భూమి శిస్తు, రాష్ట్ర ప్రభుత్వ పన్ను వసూళ్ళలో వాటా, సహాయక గ్రాంట్ల ద్వారా నిధులు అందుతాయి. వ్యవసాయ రంగానికి సంబంధించి మండల పరిషత్తు విశేషమైన కృషి నిర్వర్తించాలి. ఎరువులు, క్రిమి సంహారక రసాయనాల పంపిణీ, మేలైన మంచి విత్తనాల పంపిణీ, వ్యవసాయంలో అధునాతన పద్ధతుల ప్రచారం, గ్రామీణ అటవీ అభివృద్ధి, వ్యవసాయ రుణసౌకర్యం కల్పించడం వంటి చర్యలు చేపట్టాలి. పశుపోషణ, చేపల పెంపకం, గ్రామీణ పారిశుధ్యం, అంటువ్యాధుల నిర్మూలన, సామాజిక విద్య, స్త్రీ విద్య, సామాజికాభివృద్ధి పథకాల నిర్వహణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

గ్రామ పంచాయితీ

స్థానిక ప్రభుత్వ సంస్థల్లో ప్రాథమికమైన, కీలకమైన ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే సంస్థ గ్రామ పంచాయితీ. 18 సంవత్సరాల వయసునిండి, ఓటర్లుగా నమోదయిన వారంతా గ్రామ పంచాయితీలో సభ్యులుగా ఉంటారు. ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. వీటిని నోటిఫైడ్ పంచాయితీలు, నాన్ నోటిఫైడ్ పంచాయితీలు, అని రెండు రకాలుగా విభజించారు. ప్రతీ నోటి ఫైడ్ పంచాయితీకీ కార్యనిర్వహణాధికారిగా గ్రామ కార్యదర్శి ఉంటాడు. గ్రామాన్ని కొన్ని భాగాలుగా విభజించి, వాటినుంచీ ప్రతినిధులను ఎన్నుకొంటారు. వీరిని 'వార్డు సభ్యులు' అంటారు. ఇద్దరు సభ్యులను నామినేషన్ పద్ధతి ద్వారా నియమిస్తారు. జిల్లా పరిషత్ ప్రధాన అధికారి, విద్యుత్ పంపిణీ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయితీ రాజ్ శాఖ డివిజినల్ ఇంజనీరు, డివిజన్‌లోని వైద్యాధికారీ శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు. ప్రజారోగ్యం, నీటి సరఫరా, పారిశుధ్యం, రోడ్లు, ప్రాథమిక విద్య, తదితర కార్యక్రమాల నిర్వహణ, వాటికోసం ప్రతీ గ్రామ పంచాయితీ కమిటీలను ఏర్పాటు చేయాలని పంచాయితీరాజ్ చట్టం, 1994 నిర్దేశిస్తుంది. రాజ్యాంగంలో పొందుపరిచిన 11వ షెడ్యుల్‌లో వ్యవసాయం, భూసార పెంపుదల, నీరు, కుంటలు, చెరువుల నిర్వహణ, తాగునీటి సరఫరా, గ్రామీణ విద్యుత్తు, ప్రాథమికోన్నత స్థాయి వరకు విద్య, తదితర 29 విధులను చేర్చారు. పంచాయితీలో ఓటర్లుగా నమోదు అయినవారు అందరితో గ్రామ సభ ఏర్పాటు చేసి, బడ్జెట్‌తో సహా అన్ని విషయాలూ చర్చించాలి. ఇది దాదాపు ఎక్కడా అమలు జరగటం లేదు. ముఖ్యంగా గ్రామ పంచాయితీలకు నిధుల కొరతవల్ల ఏ పనీ సక్రమంగా జరగటంలేదనేది విజ్ఞుల అభిప్రాయం.

కొన్ని రాజ్యాంగబద్ధ సంస్థలు

కంట్రోలర్ & ఆడిటర్ జనరల్: రాజ్యాంగంలోని 5వ అధ్యాయంలో 148 నుంచీ 150 వరకూ గల ప్రకరణాలు కంట్రోలర్ & ఆడిటర్ జనరల్‌ను గురించి వివరిస్తాయి. స్వతంత్ర ప్రతిపత్తిగల కంట్రోలర్ & ఆడిటర్ జనరల్ నియామకానికి ప్రభుత్వ కార్యకలాపాలు, పాలనా వ్యవహారాలలో నిష్ణాతుడైన వ్యక్తి అయిఉండాలి. ఈయన కింద పనిచేసే వ్యవస్థ ప్రభుత్వ ఖాతాలను నిర్వహించడమే కాకుండా, వాటిని తనిఖీ చేసి ఆడిట్ నివేదికను సమర్పిస్తుంది. ప్రభుత్వ ఖర్చులను నియంత్రించేందుకు తగు సలహాలను, సూచనలనూ అందజేస్తుంది. అనేక సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యయంపై విమర్శలను కుడా కాగ్ నివేదిక పేరిట ప్రచురితమయే నివేదికల గురించి పత్రికలలో చూస్తుంటాం. ఈయన తన నివేదికను పార్లమెంటు ఉభయ సభలకు సమర్పించాలి.

ఆర్థిక సంఘం: రాజ్యాంగంలో కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక ఒనరుల పంపిణీ గురించి ఏడవ షెడ్యూల్‌లో పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రాలమధ్య పంపిణీ చేసిన, లేదా చేయాల్సిన, పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాలమధ్య కేటాయించడం, కేంద్ర ప్రభుత్వం భారత సంఘటిత నిధి నుంచీ రాష్ట్రాలకు ఇచ్చే సహాయ నిధికి మార్గదర్శకాలు ఏర్పరచడం, కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాలను గురించి, రాష్ట్రపతి ద్వారా పరిశీలనకు వచ్చే అంశాల విచారణా దీని ముఖ్య విధులు. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం పనిచేస్తోంది.

ఎన్నికల సంఘం: భారత రాజ్యాంగంలోని 15వ భాగంలోని 324(2) ప్రకరణం ప్రకారం స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ తోబాటు మరికొందరు సభ్యులు ఉంటారు. లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను ఇది నిర్వహిస్తుంది. ఓటర్ల జాబితా రూపొందించడం, సవరణలు, ప్రజా ప్రాతినిధ్యానికి సంబంధించి షెడ్యుల్డు కులాలు, తెగల రిజర్వేషన్ అమలు పరచడం, రాజకీయ పార్టీలకు గుర్తులు కేటాయించడం, ఎన్నికలను సక్రమంగా నిర్వహించడమే కాకుండా, అక్రమ పద్ధతులు జరిగినట్లు తేలితే ఎన్నిక

రద్దు చేయడం, ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు రూపొందించడం దీని విధులు. కేంద్ర ఎన్నికల సంఘం అధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం పని చేస్తుంది.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్: ప్రభుత్వ కార్యకలాపాల నిర్వర్తన అంతా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారానే జరుగుతుంది. ప్రభుత్వానికి కళ్ళు, కాళ్ళు, చేతులూ ఉద్యోగులేనని చెప్పుకోవచ్చు. ఉద్యోగ నియామకాల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నియామకాలు చేపట్టాలనే ఆశయంతో కేంద్రంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను, రాష్ట్రాల్లో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లనూ ఏర్పాటు చేశారు. ఇవి తమ తమ స్థాయిల్లో బహిరంగ పోటీ ద్వారా వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తాయి. ప్రభుత్వాలకు ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల విషయంలో సలహాలివ్వడం, ఉద్యోగులకు సంబంధించిన క్రమశిక్షణా వ్యవహారాల్లో సలహా ఇవ్వడం, వివిధ శాఖీయ పరీక్షలద్వారా ఉద్యోగుల సామర్థ్యాన్ని పరీక్షించడం వంటి పనులు నిర్వహిస్తాయి.